
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
5
సోమవారం 15 సెప్టెంబరు 2025

స్త్రీశక్తి.. సూపర్



● బస్సు నడపండి..

స్త్రీశక్తికి శ్రీకారం చుట్టిన నెల రోజుల వ్యవధిలో డిపోల వారీ గా తమ ప్రాంతానికి బస్సు నడపాలనే డిమాండ్లు అధికమవు తున్నాయి. నేతలతో పాటు ప్రజల నుంచి కూడా ఆర్టీసీ అధికారులకు వస్తోన్న అర్జీలన్నీ కూడా పల్లె ప్రాంతాలవే కావడం గ్రామీణులకు స్త్రీశక్తి పథకం ఏ స్థాయిలో ఉప యోగడ పడుతుందో అద్దం పడుతోంది. పథ కానికి వస్తున్న ఆదరణతో పాటు ప్రయాణికుల నుంచి వస్తున్న వినతులను పరిగణ నలోకి తీసు కున్న అధికారు లు అదనపు బస్సుల ప్రతి పాదనలపై ఇప్పటికే ప్రభు త్వానికి నివేదికలు పంపుతున్నారు.

ఆర్థిక భరోసా కలిగేలా.. మహిళ ల్లో సాధికారిత పెంపొందేలా.. ప్రయాణ భారం నుంచి ఉపశ మనం పొందేలా.. అన్ని వర్గాల మహిళలకు దన్నుగా.. ప్రవేశపెట్టిన 'స్త్రీశక్తి' విజయవంతంగా సాగు తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళ లకు ఉచిత ప్రయాణంపై గత ఎన్ని కల్లో హామీ ఇచ్చినట్లుగా ముఖ్య మంత్రి చంద్రబాబు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'స్త్రీశక్తి' పథకాన్ని ప్రారంభించారు. ఎంతో ఉత్సుకతతో ఎదురుచూస్తున్న మహిళలు 'స్త్రీశక్తి' ప్రారంభంతో సంబరాలు చేసుకున్నారు. సూపర్ సిక్స్‌లో స్త్రీ శక్తి పథకానికి మహి ళలు నీరాజనాలు పలుకుతున్నారు. పథకం ప్రారంభం నుంచి రోజు రోజుకు మహిళలు, విద్యార్థి నుల నుంచి ఆదరణ లభిస్తోంది. దీంతో జిల్లాలోని అన్ని డిపోల పరిధిలో పథకాన్ని ఆర్టీసీ అధికారులు విజయవంతంగా అమలు చేస్తు న్నారు. ఉచిత ప్రయాణంలో ఎటువంటి అవాం తరాలు ఎదురు కాకుండా అధికారులు ఎప్పటి కప్పుడు చర్యలు తీసుకుంటు న్నారు. దీంతో గత నెల రోజులుగా ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణి కుల ఆక్యుపెన్సీ గణనీయంగా పెరిగింది. ఈ నెల రోజుల వ్యవధి లో ప్రధానంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పల్లె వెలుగు బస్సుల్లో అంచనాలకు మించి మహిళలు ప్రయాణిస్తున్నారు. ఈ పథకం తో ఉచితంగా బస్సుల్లో ప్రయాణి స్తున్న మహి ళల మోము లో ఆనందం వెల్లివి రు స్తోంది. అన్ని వర్గాల మహిళ లకు స్త్రీశక్తి పథ కం దన్నుగా నిలుస్తోంది.

పథకం ప్రారంభించి నెల
రోజురోజుకు పెరుగుతోన్న ఆదరణ

- ఉచిత ప్రయాణంతో మహిళల్లో ఆనందం
- చిరుద్యోగులకు నెలకు రూ.3 వేల వరకు ఆదా
- ఆర్టీసీ బస్సుల్లో గణనీయంగా పెరిగిన ఆక్యుపెన్సీ

ఆర్థిక వెసులుబాటు

ఈ పథకం సద్వినియోగం చేసుకుం టున్న వారిలో రోజువారీ కూలి పనులకు వెళ్లే నిరు పేదలతో పాటు పట్టణాల్లో కూరలు, పండ్లు తదితరాలు విక్రయించు కునే చిరువ్యాపారులు ఎక్కు వగా కనిపిస్తున్నారు. రోజువారీ ఉపాధి కోసం పట్టణాలకు వెళ్లే మహిళలకు ఉచిత ప్రయాణం మరింత గా ఆర్థిక వెసులుబాటు అందిస్తోంది. దీంతో వీ రందరూ ఉచిత ప్రయాణం ద్వారా నెలకి రూ2,500 నుంచి రూ.3,000 వరకు టిక్కెట్ల వ్యయం మిగులుతోంది. విద్యా ర్థినులు నెలవారీ బస్సు పాసులు కొనుగోలు చేసి ప్రయాణించేవారు. వీరికి ఈ ఉచిత ప్రయాణం కలిసివచ్చింది.



బస్సుల కోసం వేచి ఉన్న మహిళలు

నరసరావుపేట నుంచి సత్తెనపల్లి వెళ్లే బస్సు ఎక్కుతున్న మహిళలు

30 రోజుల్లో 14.29 లక్షల మందికి లబ్ధి

జిల్లాలో 14.29 లక్షల మంది మహిళలు 30 రోజుల్లో ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. వీటి టిక్కెట్ల విలువ రూ.5.49 కోట్లు. మొత్తం 439 బస్సులు ఉండగా స్త్రీ శక్తికి అర్హత కలిగిన బస్సులు 360 అందుబాటులో ఉన్నాయి. వినుకొండ డిపో నుంచి ఎక్కువగా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఉండగా మహిళా ప్రయాణికులు గుంటూరు, విజయవాడలకు రాకపోకలు సాగిస్తు న్నారు. 90 శాతం పల్లెవెలుగు బస్సులు ఉన్న చిలకలూరిపేట, సత్తెనపల్లి, మాచర్ల, పిడుగురాళ్ల డిపోల నుంచి మహిళలు ఎక్కువగా ప్రయాణిస్తున్నారు. జిల్లాలో ఉచిత సగటు టిక్కెటు విలువ రూ.38.06గా నమోదైంది.

డిపోల వారీగా వివరాలు..

డిపో	ప్రయాణం	టిక్కెట్ల విలువ
నరసరావుపేట	2.48 లక్షలు	రూ 78.80 లక్షలు
చిలకలూరిపేట	2.31 లక్షలు	రూ 78.52 లక్షలు
పిడుగురాళ్ల	2.19 లక్షలు	రూ 82.98 లక్షలు
సత్తెనపల్లి	1.60 లక్షలు	రూ 64.46 లక్షలు
మాచర్ల	2.11 లక్షలు	రూ 106 లక్షలు
వినుకొండ	2.49 లక్షలు	రూ 133 లక్షలు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అమలు చేసిన స్త్రీ శక్తి పథకం జిల్లావ్యాప్తంగా సూపర్ సక్సెస్ అయింది. ఈ పథకాన్ని స్వాతంత్ర్య దినోత్సవం రోజైన ఆగస్టు 15న ప్రారంభించగా శనివారంతో 30 రోజులు పూర్తి చేసుకుంది. సోమవారంతో పథకానికి శ్రీకారం చుట్టి నెల రోజులు అవుతుంది. ఆర్టీసీ బస్సుల్లో రోజువారీ ప్రయాణికుల సంఖ్యలో పెరుగుదల తో స్త్రీశక్తి పథకం సూపర్‌హిట్ దిశగా వెళుతుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమ వుతోంది. నారీమణుల నుంచి స్త్రీశక్తి అత్యంత (మిగతా 7వ పేజీలో)

మంచి పోలీసింగే లక్ష్యం

ఎస్పీగా కృష్ణారావు బాధ్యతలు స్వీకారం

పోలీసు వ్యవస్థను కొత్త ఎస్పీ గాడిలో పెట్టేనా?



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్పీ బీ కృష్ణారావు

నరసరావుపేట, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఐదో ఎస్పీగా బీ కృష్ణారావు ఆదివారం పోలీసు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. తొలుత ఆయనకు పోలీసు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. సాయుధ పోలీసుల నుంచి ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనం తరం ఎస్పీ మీడియాతో మాట్లాడారు. మంచి పోలీసింగ్‌ను అందించడమే తన లక్ష్యమని చెప్పారు. నేరాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు వేగంగా న్యాయం అందించే దిశగా ప్రత్యేకంగా దృష్టి సారిస్తానన్నారు. పోలీ సు శాఖలో జవాబుదారీతనం, పార దర్శకత, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. పోలీసు శాఖపై ప్రజల్లో సానుకూల వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేర నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు.

కానరాని మంచి పోలీసింగ్

మంచి పోలీసింగ్.. అందిస్తానని ఎస్పీ కృష్ణారావు ప్రకటించారు. అయితే ఇంత వరకు జిల్లాలో అది ఎక్కడా కానరాలేదు. ఈ పరిస్థితుల్లో కొత్త ఎస్పీ ప్రకటించినట్లు పోలీసింగ్ గాడిలో పడుతుందని, తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఇప్పటి వరకు చూస్తే నేరాలకు జిల్లా అడ్డాగా మారింది. హత్యలు, చోరీలు, దారిదోపిడీలు గత కొంతకాలంగా ఎక్కువగా జరుగుతున్నాయి. ఇటీవల వినుకొండలో మహిళలను హత్య చేసి దొంగలు చోరీలకు పాల్పడ్డారు. పట్టుకోండి చూద్దాం అన్నట్లుగా పోలీసులకు దొంగలు సవాల్ విసురుతున్నారు. ఆరు నెలల వ్యవధిలో 267 దొంగతనాలు జరిగినట్లు పోలసుల రికార్డులు తెలియజేస్తున్నాయి. నాలుగు రోజుల క్రితం పెట్టారివారిపాలెం, గురవాయపాలెం సమీపంలో దారి దోపిడీలు జరిగాయి. ద్విచక్ర వాహనాల చోరీలకు లెక్కేలేదు. నిందితులు పట్టుబడినా వారిని అరెస్టు చూపడంలేదన్న విమర్శలున్నాయి. ఇటీవల నరసరావుపేట రూరల్ స్టేషన్ పరిదిలో వాహనాలను రికవరీ చేసి నిందితులను వదిలేశారన్న ఆరోపణలు వచ్చాయి. రోజురోజుకు పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాల నిరోధానికి కనీస చర్యలు లేవు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటతో పాటు పలు పట్టణాల్లో ప్రజలు ట్రాఫిక్ చక్రబందంలో ఇబ్బంది పడుతున్నారు. నరసరావుపేటలో గతంలో దాతలు ఇచ్చిన ట్రాఫిక్ సిగ్నెల్స్ పనిచేయడం లేదు. సిబ్బంది ఉన్నా ట్రాఫిక్ నియంత్రణ అంతంతమాత్రంగానే ఉంది. గంజాయి అమ్మకాలు పెద్దఎత్తున జరుగుతున్నా పోలీసులకు పట్టడంలేదు. కొందరు పోలీసులు ప్రజాప్రతినిధుల సేవలో మునిగి తేలుతున్నారన్న విమర్శ లున్నాయి. కొన్ని పోలీస్‌స్టేషన్లు పంచాయితీలకు అడ్డాగా మారాయన్న ఆరోపణలున్నాయి. కొన్ని స్టేషన్లలో రాజకీయ నేతలు నేరుగా ఆయా పంచాయితీలు నిర్వహిస్తున్నారనేది బహిరంగ రహస్యం. వీటిని అరికట్టేందుకు ఎస్పీ చర్యలు తీసుకుంటారని ప్రజలు ఆశిస్తున్నారు.

22 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు



అమరావతి, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): వచ్చే నెల 2వ తేదీ విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని అమరావతిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవ రాత్రుల ఉత్సవాలు ఈ నెల 22 నుంచి ప్రారంభించను న్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా బాలచాముండికా అమ్మవారు 11 అలంకారాల్లో భక్తులకు దర్శనం ఇవ్వను న్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు.



● నరసరావుపేట : గోనేపూడి - చింతలపాలెం గ్రామాల మధ్య ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు

జిల్లాలో విస్తారంగా వర్షాలు

- ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు
- పత్తి, మిరప, కంది రైతుల్లో ఆందోళన
- అత్యధికంగా మాచర్లలో 89.4 మీమీ వర్షం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

జిల్లావ్యాప్తంగా రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురిశాయి. ఆదివారం పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో పత్తి, మిరప, కంది పంటలు సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పొలాల్లో నీరు నిలిచి పంటలు ఊరకెత్తే పరిస్థితులు నెలకున్నాయి. ఓ మోస్తరు నుంచి భారీగా కురిసిన వర్షాలతో జిల్లా పరిధిలోని పలు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో చప్టాల మీదగా నీటి ప్రవాహంతో ముందుజాగ్రత్తగా అధికారులు ఆ మార్గాల్లో రాకపోకలను నిలిపేశారు. శనివారం కురిసిన భారీ వర్షానికి చంద్రవంక చప్టాపై నుంచి పొంగి పొర్లుతుంది. నీటి ఉధృతిని ఆదివారం గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, తహసీల్దార్ కిరణ్‌కుమార్ పరిశీలించారు. పట్టణం నుంచి జమ్మల మడక గ్రామానికి రాకపోకలను నిలిపివేయాలని సిబ్బందికి సూచించారు. రాత్రి వేళ రెవెన్యూ సిబ్బందిని కాపలాగా ఉంచారు. రొంపిచర్ల మండలంలోని వాగులు చప్టాలను తాకుతూ ప్రవహిస్తు న్నాయి. సత్తెనపల్లి పట్టణంలో ఆదివారం ఉరుములు, మెరుపులతో జోరున వర్షం కురిసిం ది. దీంతో పట్టణంలో జనజీవనం స్తంభించిపోయింది.

గత రాత్రి కురిసిన వర్షాలకు పెదకూరపాడు మండలంలోని పరస, కంభంపాడు గ్రామా ల మధ్య ఉన్న లోలెవల్ చప్టాలపై వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆయా గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. గుం టూరు నుంచి 75 తాళ్ళూరు వచ్చే ఆర్టీసీ బస్సుల రాకపోకలను నిలిపి వేశారు.

జిల్లా సగటు వర్షపాతం 28.7 మీమీ

మాచర్ల ప్రాంతంలో అత్యధికంగా 89.4 మీమీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు ప్రకటించారు. మండలాల వారీగా నమోదైన వర్షపాతం వివరాలను ఆదివారం వాతావరణశాఖ వెల్లడించింది. వెల్దుర్తి మండలంలో 42.6 మీమీ, దుర్గి 57.4, రెంటచింతల 38.2, గురజాల 13.6, దాచేపల్లి 2.4, కారంపూడి 38.4, పిడుగురాళ్ల 11.4, మాచవరం 10.2, బెల్లంకొండ 30.6, అచ్చంపేట 18.4 మీమీ వర్షపాతం నమోదైంది. క్రోసూరు 9.4, అమరావతి, 28.4.



విజయపురిసౌత్ భారీ వర్షాలతో ఎత్తిపోతలకు జలకళ



పరస, కంభంపాడు గ్రామాల మధ్య లోలెవల్ చప్టా పై ప్రవహిస్తున్న వర్షపు నీరు

పెదకూరపాడు 17.6, సత్తెనపల్లి 45.6, రాజుపాలెం 36.8, నకరికల్లు 47.8, బొల్లాపల్లి 37.4, వినుకొండ 21.6, నూజెండ్ల 23.4, శావల్యాపురం 28.4, ఈపూరు 31.8, రొంపిచర్ల 25.4, నరసరావుపేట 26.6, ముప్పాళ్ల, 22.2, నాదెండ్ల 18.4, చిలకలూరిపేట 12.2, యడ్లపాడు 17.8 మీమీ వర్షపాతం నమోదైంది. జిల్లా సగటు వర్షపాతం 28.7 మీమీ కాగా 803.6 మీమీ వర్షపాతం నమోదైనట్టు వాతావరణ శాఖ తెలిపింది.

స్కూళ్లకు సార్లొస్తున్నారు..

- తుది దశకు మెగా డీఎస్సీ మెరిట్ జాబితా
- ఎంపికైన ఉపాధ్యాయులకు 20 నుంచి కౌన్సెలింగ్
- 19న ముఖ్యమంత్రి ద్వారా నియామక పత్రాల పంపిణీ
- రాజధానిలో బహిరంగ సభ.. ప్రతీ మండలం నుంచి బస్సులు
- ఎంపికైన అభ్యర్థితో పాటు మరొకరికి అవకాశం.. ఏర్పాట్లలో అధికారులు

(నరసరావుపేట, గుంటూరు- విద్య, ఆంధ్రజ్యోతి)

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీరిపోనున్నది. ఈ నెలాఖరుకు స్కూళ్లకు ఉపాధ్యాయులు రానున్నారు. మెగా డీఎస్సీలో



సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరైన అభ్యర్థులు

ఎంపికైన ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల్లో బాధ్యతలు చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 మందిని ఎంపిక చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 19న స్వయంగా నియామక పత్రాలు అందజేయనున్నారు. ఇందుకు సంబంధించి రాజధాని అమరావతి సచివాలయం సమీపంలో బహిరంగ సభకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉపాధ్యాయులతో నిర్వహించే సభను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేశ్‌తో పాటు, మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరు కానున్నారు. ఈ సభలో పాల్గొనేందుకు అవసరమైన ఆహ్వానాలను నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు అధికారులు అందజేస్తున్నారు. ఎంపికైన అభ్యర్థి తనతో పాటు కుటుంబంలోని మరో వ్యక్తిని కూడా సభకు తీసుకువచ్చేందుకు అనుమతి ఇచ్చారు. వీరందరూ సభకు హాజరయ్యేందుకు ప్రతీ మండలం నుంచి ప్రత్యేకంగా బస్సును ఏర్పాటు చేస్తున్నారు. ఆ బస్సుల ఏర్పాటు బాధ్యతను విద్యా శాఖాధికారులకుప్రభుత్వం అప్పగించింది.

1,130 పోస్టుల భర్తీ

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 1600 ఉపాధ్యాయ పోస్టులకు ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మెగా డీఎస్సీ లో ఎంపికైన అభ్యర్థుల మెరిట్ జాబితా తుది దశకు చేరింది. ఇప్పటికే సర్టిఫికెట్ల పరిశీలన పూర్తికాగా అర్హులైన అభ్యర్థులను క్యాడర్ల వారీగా ఎంపిక చేసి జాబితాను విద్యాశాఖ అధికారులు సిద్ధం చేశారు. ఆదివారం వరకు నిబంధనలను అనుసరించి సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సర్టిఫికెట్ల పరిశీలనను ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి, గుంటూరు డీఈవో రేణుక పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇందులో ప్రస్తుతానికి సుమారు 1,130 పోస్టుల భర్తీకి విద్యాశాఖ సిద్ధమైంది. 530 ఎస్‌జీటీ, 600 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించి కౌన్సెలింగ్ ప్రక్రియ ఈ నెల 20 నుంచి ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టుల ఆధారంగా మెరిట్ లిస్టు విడుదల చేసి గతంలో ఉపాధ్యాయులను నియమించేవారు. అయితే ఈసారి కౌన్సెలింగ్ తరహాలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. మెరిట్ ఆధారంగా పాఠశాలలకు ఇచ్చిన ఆప్షన్ల ప్రకారం నియామకాలు జరగనున్నాయి. దీని వల్ల పోస్టుల భర్తీలో రాజకీయ జోక్యం నిరోధించే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



మాచర్ల-కల్వకుర్తికి రైలు

- నూతన మార్గానికి కేంద్ర ఆమోదం
- మాచర్ల ప్రాంతవాసుల్లో హర్షాతిరేకాలు

మాచర్ల, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని కల్వకుర్తి నుంచి దేవరకొండ మీదగా మాచర్లకు నూతన రైల్వే మార్గానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ రైల్వే లైను కోసం మాచర్ల ప్రాంతవాసులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో కల్వకుర్తి నుంచి దేవరకొండ మీదగా మాచర్లకు 126 కి.మీ.ల మేర నూతన రైల్వే మార్గాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ఈ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ రైలు మార్గానికి రూ.2,520 కోట్లు మంజూరు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైల్వే ఉన్నతాధికారులతో ఈ నెల 11న నిర్వహించిన సమీక్షలో కల్వకుర్తి - మాచర్ల రైల్వే లైనుకు మంజూరు చేస్తున్నట్లు రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. ఈ నూతన రైలు మార్గం ఏర్పాటుతో మాచర్లకు మహర్దశ పట్టనున్నది. నూతన రైల్వే లైను మంజూరుతో మాచర్ల మరింత అభివృద్ధి చెందుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

కేంద్రం నిర్ణయం హర్షణీయం



- బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే మాచర్ల

అభివృద్ధిలో వెనుకబడిన ఉమ్మడి నల్గొండ జిల్లా, మాచర్ల నియోజకవర్గాలను కలుపుతూ రైలు మార్గానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం హర్షణీయం. గతంలో మాచర్ల - నల్గొండ మధ్య నూతన రైల్వే లైను నిర్మించాలని ప్రతిపాదించి సర్వేలు కూడా జరిగాయి. అయితే కొన్ని కారణాలతో ఆ ప్రతిపాదన మూలన పడింది. తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఈ రైల్వే మార్గం కోసం అనేకసార్లు ప్రతిపాదనలు పంపడంతో సాధ్యమైంది. మాచర్ల - కల్వకుర్తి మార్గానికి సర్వే నిర్వహించాలి. వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు సమీపంలోని కృష్ణానది మీద మద్దిమడుగు వద్ద బ్రిడ్జిని మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరాం.

దిక్సూచి

మేనేజ్‌మెంట్ విద్యార్థుల కోసం 'ఇగ్నో' ఉచిత కోర్సులు



మేనేజ్‌మెంట్, కామర్స్ విద్యార్థుల కోసం ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ(ఇగ్నో) కొన్ని ఉచిత కోర్సులను అందిస్తోంది. కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని 'స్వయం' (https://swayam.gov.in) - పోర్టల్‌లో ఈ కోర్సుల పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు, అలాగే ఎన్‌రోల్ కావచ్చు.

ఫైనాన్షియల్ అకౌంటింగ్: అకౌంటింగ్, అకౌంటింగ్ ప్రాసెస్, ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ ప్రిపరేషన్, అండర్ స్టాండింగ్, ఇంటర్‌ప్రిటేషన్ ఆఫ్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ తదితరాలను ప్రొఫెసర్ సునీల్ కుమార్ బోధిస్తారు. మొత్తం 16 వారాల కోర్సు. 2025 డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహిస్తారు.

బిజినెస్ ఆర్గనైజేషన్ అండ్ మేనేజ్‌మెంట్: బిజినెస్ అండ్ బిజినెస్ ఎంట్రప్రైజెస్‌పై ఉంటుంది. ప్రొఫెసర్ నావెల్ కిశోర్, అతని టీమ్ దీనిని బోధిస్తారు. 16 వారాల కోర్సు. పరీక్షలు 2025 డిసెంబర్‌లో నిర్వహిస్తారు.

బిజినెస్ లా: సోషల్, డొమెస్టిక్, మోరల్, రిలీజియస్, కమర్షియల్‌కి సంబంధించిన అగ్రిమెంట్స్ మొదలైన వాటిపై కోర్సు ఉంటుంది. 16 వారాల కోర్సు. పరీక్షలు డిసెంబర్ రెండో వారంలో ఉంటాయి. ప్రొఫెసర్ డా.మధులిక సారికర్ బోధిస్తారు.

ఇన్‌కంటాక్స్ లా అండ్ ప్రాక్టీస్: ఇన్‌కంటాక్స్ చట్టాలు, ప్రాక్టీస్ పట్ల విద్యార్థులకు అవగాహన పెంచడం కోసం ఉద్దేశించిన 15 వారాల కోర్సు ఇది. డిసెంబర్ రెండో వారంలో పరీక్షలు నిర్వహిస్తారు.

ప్రిన్స్‌పల్స్ ఆఫ్ మార్కెటింగ్: ఏ వ్యాపారంలోనైనా మార్కెటింగ్ రోల్‌ను అర్థం చేసుకోవడం, తదితరాలపై ఏర్పాటు చేసిన కోర్సు ఇది. ప్రొఫెసర్ డాక్టర్ అనుప్రియా పాండే దీనిని బోధిస్తారు. 16 వారాల కోర్సు. డిసెంబర్ రెండో వారంలో పరీక్షలు నిర్వహిస్తారు.

బిజినెస్ కమ్యూనికేషన్: బిజినెస్ కమ్యూనికేషన్ ఎలా జరుగుతుంది, మీటింగ్స్, బిజినెస్ డీలింగ్స్, క్లయింట్ ప్రజంటేషన్ తదితరాలన్నీ ఇందులో బోధిస్తారు. ప్రొఫెసర్ డాక్టర్ రశ్మీ బన్సాల్ దీనిని బోధిస్తారు. మొత్తం 12 వారాల కోర్సు. పరీక్షలు 2025 డిసెంబర్‌లో ఉంటాయి.

ఫైనాన్షియల్ లిటరసీ: ఫైనాన్స్‌లో కెరీర్ ఎంచుకోవాలనుకునే వారికి ఉద్దేశించిన కోర్సు ఇది. భారతదేశంలో ఫైనాన్షియల్ సెక్టార్‌లో పేరొందిన వారు బోధిస్తారు.

ఎంట్రప్రెన్యూర్ స్కిల్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్ స్ట్రాటజీస్: కోర్సు వ్యవధి 12 వారాలు. ఎంట్రప్రెన్యూర్‌షిప్ ఫండమెంటల్స్, డిజిటల్ మార్కెటింగ్ స్ట్రాటజీస్ తదితరాలపై కోర్సు ఉంటుంది. ఎంట్రప్రెన్యూర్స్ కావాలనుకునే వారిని, కాలేజ్ లెర్నర్స్, చిన్న బిజినెస్ వారిని ఉద్దేశించి తయారు చేశారు. వారికి ప్రాక్టికల్ నాలెడ్జ్ కల్పిస్తారు.

బ్యాంక్ ఉద్యోగాలు



ఎస్‌బీఐలో మేనేజర్లు

ఖాళీలు 122

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెగ్యులర్ ప్రాతిపదికన 122 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

- మేనేజర్(క్రెడిట్ అనలిస్ట్): 63 పోస్టులు
- మేనేజర్(ప్రొడక్ట్స్-డిజిటల్ ప్లాట్‌ఫామ్స్): 34 పోస్టులు
- డిప్యూటీ మేనేజర్(ప్రొడక్ట్స్ డిజిటల్ ప్లాట్‌ఫామ్స్): 25 పోస్టులు

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ/ ఎంబీఏ/పీజీడీబీఏ/ పీజీడీబీఎం/ సీఏ/సీఎఫ్ఏ/ఐసీడబ్ల్యూఏ/ బీఈ/ బీటెక్ తోపాటు పని అనుభవం ఉండాలి.

వయస్సు: మేనేజర్‌కు 28-35 ఏళ్లు, డిప్యూటీ మేనేజర్‌కు 25-32 ఏళ్లు, మేనేజర్ క్రెడిట్ అనలిస్ట్ 25-35 ఏళ్ల మధ్యలో ఉండాలి.

చివరి తేదీ: 2025 అక్టోబర్ 2

వెబ్‌సైట్: https://sbi.bank.in/

ఐఓబీలో స్పెషలిస్ట్ ఆఫీసర్లు

ఖాళీలు 127

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్(ఐఓబీ)లో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న స్పెషలిస్ట్ ఆఫీసర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడింది.

అర్హత: డిగ్రీ/బీఆర్క్/బీటెక్/బీఈ, ఎంఎస్సీ/ ఎంఈ/ ఎంటెక్ ఎంబీఏ/పీజీడీబీఏ/పీజీడీఎమ్ పాసై ఉండాలి.

వయస్సు: 2025 సెప్టెంబర్ 1 నాటికి పోస్టులను అనుసరించి 25 నుంచి 40 ఏళ్ల మధ్యలో ఉండాలి. రిజర్వేషన్లను అనుసరించి వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా జరుగుతుంది.

చివరి తేదీ: 2025 అక్టోబర్ 3

వెబ్‌సైట్: www.iob.bank.in/Careers

ఆర్‌బీఐలో గ్రేడ్-బీ ఆఫీసర్లు

ఖాళీలు 120

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 120 ఆఫీసర్ గ్రేడ్-బీ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది.

- ఆఫీసర్స్ గ్రేడ్ బీ(జనరల్ కేడర్): 83
- ఆఫీసర్స్ గ్రేడ్-బీ(డీఈపీఆర్ కేడర్): 17
- ఆఫీసర్స్ గ్రేడ్-బీ(డీఎస్ఐఎమ్ కేడర్): 29

అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ పాసై ఉండాలి. పని అనుభవం కూడా ఉండాలి.

వయస్సు: 2025 సెప్టెంబర్ 1 నాటికి 21 నుంచి 30 సంవత్సరాల మధ్యలో ఉండాలి.

ఎంపిక విధానం: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా

చివరి తేదీ: 2025 సెప్టెంబర్ 30

వెబ్‌సైట్: https://opportunities.rbi.org.in/

స్కూలు టీచర్ల కోసం మద్రాసు ఐఐటీ ఫ్రీ ఏఐ కోర్సులు



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ప్రతీ రంగాన్ని రీషేపింగ్ చేసింది. దీనికి అతీతమైన రంగం అంటూ ఇప్పుడు లేదు. దీనికి ఎడ్యుకేషన్ మినహాయింపు ఏమీ కాదు. లెర్నింగ్ ప్రక్రియను ఏఐ పూర్తిగా మార్చేసింది. ఈ ప్రక్రియను ఎవరైతే తరగతి గది వరకు తీసుకెళ్లగలరో వారే భవిష్యత్తులో విజయవంతమైన ఉపాధ్యాయులుగా నిలబడగలుగుతారు. దేశానికి అలాంటి టీచర్లను తయారు చేయడం కోసం మద్రాస్ ఐఐటీ ఒక ప్రోగ్రామ్‌ను రూపొందించింది. కిండర్ గార్టెన్ మొదలుకుని ఇంటర్ వరకు దేశవ్యాప్తంగా ఉన్న స్కూలు టీచర్ల కోసం 'ఏఐ ఫర్ ఎడ్యుకేటర్స్' పేరుతో ఉచిత ఆన్‌లైన్ కోర్సులను ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వ స్వయం పోర్టల్ ద్వారా ఈ కోర్సులు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. గతంలో 'ఏఐ ఇన్ ఫిజిక్స్', 'ఏఐ ఇన్ కెమిస్ట్రీ', 'ఏఐ ఇన్ అకౌంటింగ్', 'క్రికెట్ అనాలిసిస్ విత్ ఏఐ', 'పైథాన్ ద్వారా ఏఐ/ఎంఎల్' కోర్సులను తెచ్చింది.

- 'ఏఐ ఫర్ ఎడ్యుకేటర్స్' కోర్సు కాలవ్యవధి 25 నుంచి 45 గంటలు. ఇది పూర్తిగా ఉచితం. దీనిలో సర్టిఫికెట్ కావాలనుకునే వ్యక్తులు నామ మాత్రపు ఫీజు చెల్లించి, ఎంపిక చేసిన కేంద్రాల్లో పరీక్ష రాయాలి. సర్టిఫికెట్ వద్దు అనుకునేవారు ఆన్‌లైన్ కోచింగ్‌తోనే ఆపేయవచ్చు.
- ఏఐ అవగాహన పెంచుకోవాలనుకునేవారు, ఏఐతో తమ బోధన ప్రమాణాలు పెంచుకోవాలనుకునేవారు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికి ఎలాంటి ఏఐ, కోడింగ్ అనుభవం అవసరం లేదు. డిజిటల్ లిటరసీ ఉంటే చాలు అని చెబుతున్నారు మద్రాస్ ఐఐటీ డైరెక్టర్ వి.కామకోటి. ఆర్ట్స్, కామర్స్, సైన్స్ ఇలా అన్ని రంగాల వారికీ ఉపయోగ పడేలా ఈ కోర్సును డిజైన్ చేశారు. 2025 అక్టోబర్ 10లోపు దీనికి దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: swayamplus.swayam2.ac.in/aiforallcourses

SCHOLARSHIP ALERT

JK Tyre Shiksha Sarthi Scholarship Program

Description: JK Tyre & Industries Limited invites applications from daughters of heavy vehicle drivers who are pursuing general or professional undergraduate or diploma courses and reside in select locations.

Eligibility: Open to female students who are HMV Driver's daughters and are enrolled in general or professional undergraduate or diploma courses.

- Applicants must have secured a minimum of 55% marks in their previous academic year.
- Annual family income must be less than or equal to 5,00,000.
- Applicants must be residents of Rajasthan, Madhya Pradesh, Uttarakhand, Karnataka, and Tamil Nadu.
- Children of employees of JK Tyre and Buddy4Study are not eligible to apply.

Prizes & Rewards: Annual Fixed Scholarship Details:

- Professional Undergraduate Courses: INR 25,000
- General Undergraduate Courses: INR 15,000
- Diploma Courses: INR 15,000

Last Date to Apply: 06-10-2025 ***Application mode:*** Online Application only

Short Url: www.b4s.in/aj/JKTS3

OakNorth STEM Scholarship Programme

Description: The OakNorth STEM Scholarship Programme is an initiative by OakNorth aimed at supporting underprivileged women aspiring to pursue a degree in STEM (Science, Technology, Engineering, Mathematics). This scholarship is available to female students from Haryana, Uttarakhand, and Bihar who have completed their Class 12 and are currently enrolled in a STEM-related undergraduate program (any year) at government colleges or universities.

Eligibility: The scholarship is available to students who are residents of Haryana, Uttarakhand, and Bihar.

- Only female applicants are eligible for consideration.
- Applicants should be enrolled in an undergraduate STEM program (Science, Technology, Engineering, Mathematics) at government universities or colleges in India, regardless of the year of study.
- Candidates must have secured an aggregate of 75% or more in their Class 12 (or equivalent) exam, with at least 65% in the previous class/semester/year (if applicable).
- The annual family income of the applicant should not exceed 3 lakhs.
- Children of Buddy4Study and OakNorth employees are not eligible to apply.

Prizes & Rewards: 30,000 (fixed amount) ***Last Date to Apply:*** 30-09-2025

Application mode: Online applications only


Short Url: www.b4s.in/aj/ONSS4

buddy4study.com

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★

దసరాకు ఇడ్లీకొట్టు



ధనుష్ హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ఇడ్లీ కొట్టు'. డాన్ పిక్చర్స్, వండర్‌బార్ ఫిల్మ్స్ బేనర్‌పై ఆకాశ్ భాస్కరన్, ధనుష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఇది ధనుష్ దర్శకత్వం వహిస్తోన్న నాలుగో చిత్రం కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. దసరా సందర్భంగా తెలుగు, తమిళ్‌లో అక్టోబరు 1న విడుదలవుతోందీ చిత్రం. తెలుగులో వేదక్షర మూవీస్ బ్యానర్‌పై నిర్మాత చింతపల్లి రామారావు విడుదల చేస్తున్నారు. సత్యరాజ్, అరుణ్ విజయ్, నిత్యా మీనన్, షాలినీ పాండే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎడిటర్: జీకే ప్రసన్న, డీఓపీ: కిరణ్‌కౌశిక్, సంగీతం: జీవి ప్రకాశ్‌కుమార్.

'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ పూర్తి



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న సినిమా 'ఉస్తాద్ భగత్ సింగ్'. శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. 'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తర్వాత పవన్ కల్యాణ్- హరీష్ శంకర్ కలయికలో వస్తున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై అభిమానుల్లో అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తాజాగా చిత్రబృందం భారీ షెడ్యూల్‌ను విజయవంతంగా ముగించింది. పవన్ కల్యాణ్ కూడా తన భాగం చిత్రీకరణను పూర్తి చేశారు. త్వరలోనే నిర్మాణాంతర కార్యక్రమాలు మొదలు పెట్టనున్నట్లు చిత్రబృందం పేర్కొంది.

మరో పాట సిద్ధం



పవన్ కల్యాణ్ కథానాయకుడిగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఓజీ'. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బేనర్‌పై డీవీవీ దానయ్య నిర్మించారు. సినిమా ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన 'గన్స్ అండ్ రోజెస్' గీతాన్ని నేడు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం పేర్కొంది. తమన్ సంగీతం అందించారు. ఈ సందర్భంగా చిత్రబృందం విడుదల చేసిన స్పెషల్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది.

ఊర్వశీ రౌతేలాకు ఈడీ సమన్లు



బెట్టింగ్ యాప్స్ కేసులో భాగంగా బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమన్లు జారీ చేసింది. '1 ఎక్స్ బెట్' అనే బెట్టింగ్ యాప్ కేసుకు సంబంధించి ఈడీ మంగళవారం ఊర్వశీని విచారించనుంది. నేడు నటి, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మిమి చక్రవర్తి కూడా ఇదే యాప్ కేసు విషయంలో ఈడీ విచారణకు హాజరు కానుంది. కాగా, ఇప్పటికే ఈ కేసు విషయంలో పలువురు సెలబ్రిటీలను ఈడీ విచారించింది.

అలాంటి పాటలు రాయడం చాలా కష్టం



శ్రీమణి

నాగచైతన్య నటించిన '100% లవ్' చిత్రంతో గీతరచయితగా టాలీవుడ్‌లో అడుగుపెట్టారు శ్రీమణి. ఆ తర్వాత వరుస చిత్రాలలో ఆయన రాసిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రస్తుతం 'ఆకాశంలో ఒక తార', 'సంబరాల యేటి గట్టు', 'ఇండియా హౌస్' చిత్రాలకు గీతాలు రాస్తున్న శ్రీమణి, తాజాగా మీడియాతో ముచ్చటించారు. 'అత్తారింటికి దారేది'లో పవన్‌కల్యాణ్ కోసం రాసిన 'ఆరడుగుల బుల్లెట్టు' సాంగ్ నా కెరీర్‌కు ఎంతగానో దోహదపడింది. నాకు కావాల్సిన బ్రేక్‌ఇచ్చింది. 'ఎమ్‌సీఏ'లో 'ఎక్కడ ఎక్కడ' పాట వల్ల ప్రేమ పాటలకు ఎక్కువగా రాసే అవకాశం దక్కింది. ఒకప్పుడు పాట ప్రేక్షకులకు చేరువ కావడానికి కొంత సమయం పట్టేది. కానీ ఇప్పుడున్న సోషల్ మీడియా ట్రెండ్ పుణ్యమా అని విన్న వెంటనే నచ్చేయాలి. అలాంటి పాటలు రాయడం గీత రచయితలకు చాలా కష్టం. అయినా ఆ సవాల్‌ను స్వీకరించి పాటను పదేళ్ల పాటు గుర్తుపెట్టుకునేలా రాస్తున్నాం. దర్శకుడు సుకుమార్ నేను ఆరాధించే వ్యక్తుల్లో ఒకరు. 'గీత గోవిందం'లో నేను రాసిన 'వచ్చిందమ్మా' పాట విని ఆయన అభినందించడం చాలా గొప్పగా అనిపించింది. అలాగే దివంగత గేయరచయిత, సిరివెన్నెల సీతారామశాస్త్రి గారు 'మహర్షి' పాట విని బాగా రాశావని ప్రశంసించడం మరిచిపోలేని అనుభూతి' అని చెప్పారు.

వినోదంతో పాటు ఆలోచింపజేస్తుంది

- రామాంజనేయులు జవ్వాజి



"భద్రకాళి' లాంటి పొలిటికల్ థ్రిల్లర్ ఇప్పటివరకూ రాలేదు. ఈ సినిమాలో మంచి వినోదంతో పాటు ప్రేక్షకులను ఆలోచింపజేసే అంశాలూ ఉన్నాయి. ఇందులో విజయ్ ఆంటోనీ పాత్ర చిత్రణ నవ్యపంథాలో ఉంటుంది' అని నిర్మాత రామాంజనేయులు జవ్వాజి అన్నారు. విజయ్ ఆంటోని కథానాయకుడిగా అరుణ్ ప్రభు దర్శకత్వం వహించిన చిత్రమిది. సర్వంత్‌రామ్ క్రియేషన్స్ బేనర్‌పై రామాంజనేయులు నిర్మించారు. ఈ నెల 19న ఈ చిత్రం విడుదలవుతోన్న సందర్భంగా ఆయన మీడియాతో ముచ్చటించారు.

- విజయ్ ఆంటోనీతో కలసి వరుస చిత్రాలు ప్లాన్ చేశాం. మా కాంబినేషన్‌లో వచ్చిన 'మార్గన్' చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. దానికి మించిన విజయాన్ని ఈ సినిమా అందుకుంటుందని భావిస్తున్నాం. అరుణ్ ప్రభు చెప్పిన లైన్ ఆకట్టుకుంది. ఆయన విజన్ వల్లే సినిమా బాగా వచ్చింది. సమకాలీన సమాజంలో చర్చనీయాంశంగా మారిన ఓ ముఖ్యమైన పాయింట్‌ను తీసుకొని ఆయన కథ రాసుకున్నారు. వాణిజ్య అంశాలకి, సామాజిక అంశాలను కలిపి సినిమా తీయడంలో ఆయనకు ఆయనే సాటి. సినిమా మొదలైన రెండు నిమిషాల్లోనే ప్రేక్షకులు కథలో లీనమైపోతారు. ఆరంభం నుంచి ముగింపు వరకూ ఎక్కడా బోర్ కొట్టదు. ప్రతి సన్నివేశం మనసులో నిలిచిపోయేలా ఉంటుంది.
- 'భద్రకాళి' విజయ్ ఆంటోనికి 25వ సినిమా. మంచి బడ్జెట్‌తో అన్ని హంగులతో తెరకెక్కించాం. విజయ్ పాత్ర సహజత్వానికి దగ్గరగా ఉంటుంది. ప్రస్తుతం తమిళం, మలయాళంలోనూ మా బేనర్‌పై సినిమాలు చేస్తున్నాం. తెలుగులో సత్యదేవ్‌తో 'ఫుల్ బాటిల్', తమిళంలో 'బిచ్చగాడు' దర్శకుడు శశితో విజయ్ ఆంటోని హీరోగా ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నాను.

ఆ టైటిల్ మాకే సొంతం



'అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ' పేరుతో వీఎస్ఆర్ ఫిల్మ్స్ సంస్థ బయోపిక్‌ను నిర్మిస్తోంది. దీనికి అచ్చర్ల రాజుబాబు దర్శకత్వం వహిస్తున్నారు ఏఆర్‌టీ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. త్వరలో రెగ్యులర్ షూటింగ్‌ని కూడా ప్రారంభించబోతున్నారు. ప్రస్తుతం నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక జరుగుతోంది. 'అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ' టైటిల్ హక్కులు తమకే సొంతమని, ఫిల్మ్ ఛాంబర్‌లో రిజిస్టర్ చేయించామని వీఎస్ఆర్ ఫిల్మ్స్ సంస్థ పేర్కొంది. మరోవైపు ఎలాంటి టైటిల్ రిజిస్ట్రేషన్ లేకుండానే 'ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ' పేరుతో రవి నారాయణ్ దర్శకత్వంలో ఉషారాణి మూవీస్ బేనర్‌పై వల్లూరి రాంబాబు నిర్మిస్తున్నారని వీఎస్ఆర్ ఫిల్మ్స్ ఆరోపించింది. 'రవి నారాయణ్ గతేడాది టైటిల్ ఇవ్వమని అడిగారు. మేము ఇవ్వడం కుదరదు అని తేల్చి చెప్పాం. అయినా కూడా మా అనుమతి లేకుండానే సినిమా షూటింగ్ చేస్తున్నారు. చట్టపరంగా వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటాం' అని వీఎస్ఆర్ ఫిల్మ్స్ సంస్థ తెలిపింది.

సినిమా విడుదలకు అనుమతివ్వలేదు



పాకిస్థాన్ నటుడు ఫవాద్ ఖాన్, బాలీవుడ్ నటి వాణి కపూర్ ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రం 'అబీర్ గులాల్'. అయితే ఈనెల 26న సినిమా ఇండియాలో విడుదల కానున్నదనే వార్తలు కొద్ది రోజులుగా బీటౌన్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. తాజాగా ఈ వార్తలు అవాస్తవమని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పీఐబీ) పేర్కొంది. ఈ సినిమా విడుదలకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేసింది. నిజానికి సినిమా ఈ ఏడాది మే 9న ఇండియాలో విడుదల కావాల్సి ఉంది. అయితే ఏప్రిల్ 22న పెహెల్గాంలో జరిగిన ఉగ్రదాడి అనంతరం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో విడుదల నిలిచిపోయింది. కాగా, భారతదేశం మినహా ప్రపంచ వ్యాప్తంగా ఈనెల 12న సినిమా విడుదలైంది.

కదిలించే సన్నివేశాలతో...

బి గణేశ్, బద్దెల శ్రీనివాస్, నవ్యశ్రీ ప్రధాన పాత్రధారులుగా టీకేఎస్ తెరకెక్కిస్తున్న చిత్రం 'ప్రేమతో దెయ్యం'. బి కుమారస్వామి నిర్మించారు. తాజాగా చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ 'ఇదో విభిన్న తరహా చిత్రం.



ఇందులోని సన్నివేశాలు ప్రేక్షకులను కదిలించేలా ఉంటాయి' అని అన్నారు. ఈ చిత్రానికి ఎడిటర్: డీఆర్ శ్యామ్‌కుమార్, సినిమాటోగ్రాఫర్: శేఖర్, సంగీతం: సీహెచ్ అమ్మ పాండు.

ఆద్యంతం ఉత్కంఠభరితం



సూపర్ రాజా కథానాయకుడిగా నటిస్తూ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రానికి 'ఇలాంటి సినిమా మీరెప్పుడూ చూసుండరు' అనే టైటిల్‌ను ఖరారు చేసి, ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా చిత్రబృందం నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సూపర్‌రాజా మాటాడుతూ 'సహజత్వానికి దగ్గరగా ఉండే కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కించాను. ప్రతి ఒక్కరి జీవితానికి దగ్గరగా ఉంటుంది. ఇప్పటివరకూ తెలుగులో రాని విభిన్న కథ, కథనాలతో సినిమాను రూపొందించాం. థ్రిల్లింగ్ అంశాలతో ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది' అని చెప్పారు.

మురుగు కాల్వలో పడి రెండేళ్ల బాలుడి మృతి

● రెండవ రోజు మృతదేహం లభ్యం



ఇషాన్ అహమ్మద్(ఫైల్)

నకరికల్లు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కుంకలగుంట గ్రామానికి చెందిన రెండేళ్ల వయస్సు గల బాలుడు అదుపు తప్పి మురుగుకాల్వలో పడి గల్లంతయ్యాడు. ఆదివారం కుంకలగుంట రైల్వే స్టేషన్ సమీపంలో పంట కాలువలో ఇషాన్ అహమ్మద్ మృతదేహాన్ని బయటకు తీశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్ మస్తాన్‌వలి కుమారుడు ఇషాన్ అహమ్మద్ శనివారం ఇంటి బయట ఆడుకుంటూ ప్రమాదవశాత్తు మురుగు కాలువలో పడ్డాడు. బాలుడు కనిపించకపోవడంతో.. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు వెతకడం ప్రారంభించారు. అయితే స్థానికులు పోలీసులకు సామాచారం అందించడంతో.. పోలీసులు శనివారం రాత్రి వరకు బాలుడి ఆచూకీ కోసం గాలింపు చేపట్టగా.. ఎలాంటి ఆచూకీ లభించలేదు. ఆదివారం కాల్వ ప్రవహించే మార్గాన గాలిస్తుండగా.. కుంకలగుంట రైల్వే బ్రిడ్జి సమీపన పంట కాల్వలో బాలుడి మృతదేహాన్ని కనుగొన్నారు. మృతుడి తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు స్థానికులను కంటతడి పెట్టించింది. ఏఎస్ఐ కేఎస్ఎన్ ప్రసాదు ఘటన వివరాలను సేకరించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

నాయీ బ్రాహ్మణ జేఏసీ..

రాష్ట్ర కార్యదర్శిగా హరిప్రసాద్

గుంటూరు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర కార్యదర్శిగా సత్యసాయి జిల్లా కదిరికి చెందిన రొద్దారపు హరి ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర ప్రతినిధుల సభ గుంటూరులో జరిగింది. రాష్ట్ర కార్యదర్శిగా ఆయన మూడేళ్లు కొనసాగుతారని జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ నరసింహారావు తెలిపారు. రాష్ట్ర హరిప్రసాద్ మాట్లాడుతూ నాయీబ్రాహ్మణ జేఏసీ అన్ని సంఘాలను, నేతలను కలుపుకొని ప్రాంతాలకు, వర్గాలకు అతీతంగా నాయీబ్రాహ్మణల అభివృద్ధి, హక్కుల కోసం జేఏసీ పోరాట పటిమ అభినందనీయమన్నారు. కార్యదర్శిగా తనను నియమించిన అధ్యక్షుడు నరసింహారావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

భారీ వాహనాలు.. తప్పని గుంతలు



గుంతలు పడిన తుళ్లూరు- గుంటూరు రోడ్డు

తుళ్లూరు, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): రాజధాని నిర్మాణ పనుల కోసం భారీ వాహనాలతో సామగ్రిని నిర్మాణ కంపెనీలు చేరవేస్తున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రాజధాని గ్రామాల్లో పాడైన రోడ్లకు మరమ్మతులు చేసింది. అయితే భారీ వాహనాల రాకపోకలతో సంవత్సరానికే ఆ రోడ్లకు గుంతలు పడ్డాయి. మాస్టర్ ప్లాన్ ప్రకారం వేయాల్సిన 32 ప్రధాన రోడ్లు కొన్ని అయినా పూర్తి అయితే కాని, ఈ సమస్య తప్పదని స్థానికులు అంటున్నారు. అప్పటి దాక రోడ్లు మళ్లీ వేయాల్సిందేననంటున్నారు. లేదంటే గుంతలు ఎప్పకప్పుడు పూడ్చి సరిచేసుకోవాల్సిందేనని చెబుతున్నారు.

ఇలా అయితే బ్రహ్మదేవుని దర్శనం ఎలా?



బ్రహ్మదేవాలయం మార్గంలో నీరు

చేబ్రోలు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన చేబ్రోలులోని అరుదైన చతుర్ముఖ బ్రహ్మ లింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించేందుకు దూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో చేరుకుంటారు. ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలకు దేవాలయంలోని కోనేరులో వర్షపు నీరు బయటకు పోయే మార్గం లేక.. ఆలయంలోకి భక్తులు వెళ్లే మార్గం నీటితో నిండిపోయింది. రోజుల తరబడి నీటిని బయటకు తరలించే విషయమై దేవదాయ ధర్మదాయశాఖ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు అంటున్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించే వీలు లేక నిరుత్సాహంగా తిరిగి వెళ్తున్నారు. భక్తులు స్వామివారి దర్శనం కలిగేలా చేయాలని కోరుతున్నారు.

మెడికల్ కళాశాలలపై దుష్ప్రచారాలను నమ్మొద్దు

● కేంద్ర నిధులతోనే నిర్మాణ పనులు

● మెగా వైద్య శిబిరంలో ఎంపీ లావు, ఎమ్మెల్యే యరపతినేని, టీటీడీ సభ్యుడు జంగా



మాట్లాడుతున్న ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, వేదిక పై ఎమ్మెల్యే యరపతినేని, జంగా

దాచేపల్లి, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మెడికల్ కళాశాలలపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలను నమ్మొద్దని , ప్రైవేట్ పరం చేస్తారన్న ఆరోపణలు ఒట్టి అబద్ధపు మాటలేనని ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు కొట్టిపడేశారు. ఆదివారం ఆర్కా, ఉన్నం హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో దాచేపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పిడుగురాళ్ళ ఉన్నం హాస్పిటల్ ఆర్థోపెడిక్ వైద్యులు ఉన్నం నాగ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై, ప్రారంభించారు. అనంతరం సభలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలు ఇస్తే అందులో మూడు మెడికల్ కళాశాలలు మచిలీపట్నం, పాడేరు, బ్రాహ్మణపల్లిలలో ఏర్పాటు చేశారన్నారు. మెడికల్ కళాశాలలకు బడ్జెట్‌లో రూ.500 కోట్లు మంజూరు చేయగా..అందులో కేంద్రం రూ.300 కోట్ల నిధులు మంజూరు చేసిందని వివరించారు. కేంద్రం నిధుల్లో కేవలం రూ.250 కోట్లు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం



తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని, ఎంపీ లావు, జంగా, డాక్టర్ ఉన్నం

మాత్రం ఆస్పత్రి నిర్మాణానికి మంజూరు చేయలేదని స్పష్టం చేశారు. కాని ఆస్పత్రులను ప్రైవేటీకరణ చేస్తున్నామంటూ తప్పుడు ప్రచారాలు ప్రతిపక్ష పార్టీలు చేపట్టడం సరైంది కాదన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎంపీ కోరారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటువంటి క్యాంపులు నిర్వహించడం మంచిదన్నారు. ప్రతిపక్ష పార్టీలు మెడికల్ కళాశాలలపై ఇష్టానుసారంగా నోరు పారేసుకుంటున్నాయని, వారికి నరాల బలహీనత ఉందని ఎద్దేవా చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వైసీపీ నేతలు కూడా నరాల బలహీనత డాక్టర్లకు చూపించుకుంటే మంచిదని, అబద్దాలను మాట్లాడటం మానేస్తారని ఛలోక్తి విసిరారు. అనంతరం రూ70 లక్షలతో ఉన్నత పాఠశాలలో నిర్మించిన తరగతి గదులను ప్రారంభించారు. టీటీడీ బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ పేదలు ఎక్కువగా ఉన్న పల్నాడు ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో మంచి విషయమన్నారు.

కొండవీడు రాజుల సాహిత్య సేవ మరువలేనిది

● అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మండలి బుద్ధప్రసాదు, మర్రి రాజశేఖర్, డొక్కా తదితరులు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): ఎర్రన్న, శ్రీనాథుడు వంటి కవి పండితుల్ని ఆదరించడంతో పాటు అనేక స్వీయ రచనలు చేసిన కొండవీడు రాజుల సాహిత్య సేవ మరువలేనిదని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదు అన్నారు. గుంటూరులోని కలెక్టరేట్ రోడ్డులో ఉన్న భారతీయ విద్యా భవన్‌లో కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతలం నాటకానికి కాటయ వేమారెడ్డి రచించిన కుమారిగిరి రాజీయమ్ అను వ్యాఖ్యాన గ్రంథ ఆవిష్కరణ, సభ జరిగింది. ఈ కార్యక్రమానికి హిందూ కళాశాల పూర్వ ప్రిన్సిపల్ డాక్టర్ దీవి నరసింహదీక్షిత్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాదు మాట్లాడుతూ కొండవీడు హెరిటేజ్ సొసైటీ వారు ప్రచురించిన ఈ గ్రంథం కొండువీడు రాజుల సాహిత్య ప్రతిభా పాటవానికి ప్రతీకగా నిలుస్తుందని కొనియాడారు. చరిత్ర అధ్యయనం చేయడం ద్వారా గతంలో జరిగిన పొరపాట్లును, విజయాలను తెలుసుకోగలుగుతామని పేర్కొన్నారు. బ్రిటిష్ మ్యూజియంలో ఉన్న అమరావతి శిల్ప సంపదను వెనక్కి తీసుకురావడం కంటే.. మన దగ్గర చరిత్ర సంపదను రక్షించుకోవాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. డాక్టర్ దీవి నరసింహదీక్షిత్ మాట్లాడుతూ కాళిదాసు వ్యాఖ్యానం రచించిన కొలచాల మల్లినాథసూరి, నాటకాలకు తొలి వ్యాఖ్యలందించిన కాటయ వేముడు ఇద్దరూ తెలుగువారు కావడం మన అదృష్టమన్నారు. ఎమ్మెల్సీ మర్రిరాజశేఖర్ మాట్లాడుతూ కొండవీడు పర్యాటకంగా అభివృద్ధి చెందేందుకు కల్లి శివారెడ్డి గణనీయమైన కృషి చేస్తున్నారని ప్రశంసించారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదు మాట్లాడుతూ.. గత చరిత్రను, సంస్కృతిని నిర్లక్ష్యం చేసిన సమాజం అభివృద్ధిని సాధించలేదన్నారు. భావితరాలకు సాంస్కృతిక వారసత్వ స్ఫూర్తిని కలిగిస్తున్న కొండవీడు అభివృద్ధి సంస్థ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ సంపాదకుడు మోదుగల రవికృష్ణ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కొండవీడు హెరిటేజ్ సొసైటీ కార్యదర్శి కల్లి శివారెడ్డి, గ్రంథ ప్రచురణకు ఆర్థిక సాయం అందించిన ఆవుల మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఒకటిగా జీవనం.. ఒకేసారి మరణం

● ఆరబెట్టిన దుస్తులు తీస్తుండగా విద్యుదాఘాతానికి గురైన తల్లి

● కాపాడే క్రమంలో తల్లితోపాటు కుమార్తె మృతి



భాగ్యమ్మ(ఫైల్)



పిచ్చమ్మ (ఫైల్)

పొన్నూరుటౌన్, సెప్టెంబరు14(ఆంధ్రజ్యోతి): ఆరబెట్టిన దుస్తులు తీస్తుండగా విద్యుదాఘాతానికి గురై తల్లి, కుమార్తె మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు, బాధితుల కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని జూపూడి గ్రామానికి చెందిన భాగ్యమ్మ (68).. కుమార్తె రేమల్ల పిచ్చమ్మ (45) వద్దే ఉంటోంది. ఇద్దరూ వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం తల్లి, కుమార్తె వ్యవసాయ పనులు నిమిత్తం వెళ్లి.. తిరిగి వచ్చారు. వర్షం కురుస్తుండటంతో ఇంటి వద్ద ఇనుప తీగపై ఆరబెట్టిన దుస్తులను తీసే క్రమంలో విద్యుదాఘాతానికి గురయ్యారు. తొలుత భాగ్యమ్మ విద్యుదాఘాతానికి గురవ్వగా.. గమనించిన కుమార్తె పిచ్చమ్మ తల్లిని కాపాడే క్రమంలో తాను కూడా కరెంట్‌షాక్‌కు గురైంది. తల్లి, కుమార్తె ఇద్దరూ ఘటనా స్థలంలోనే మృతి చెందారు. వీరి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలను శవ పరీక్షల నిమిత్తం నిడుబ్రోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సచివాలయంలో భద్రతా ఏర్పాట్ల పరిశీలన

● నేటి నుంచి కలెక్టర్ల సదస్సు.. అనంతరం అసెంబ్లీ సమావేశాలు



ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : రాజధానిలోని సచివాలయంలో సోమవారం నుంచి రెండు రోజుల పాటు కలెక్టర్ల సదస్సు జరగనుంది. అనంతరం అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. అదే విధంగా డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. రాజధానిలో ఈ కార్యక్రమాల నేపథ్యంలో సచివాలయం వద్ద బందోబస్తు ఏర్పాట్లను గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు. ఆదివారం ఉదయం ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జిందాల్ ఆ తర్వాత డీఎస్పీలు, సీఐ, ఎస్ఐలతో సమీక్ష సమావేశం నిర్వహించి వారికి దిశా నిర్దేశం చేశారు. వెలగపూడి సచివాలయంలో కలెక్టర్ల సదస్సుకు సంబంధించి 5వ బ్లాక్ నందు జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి, వీవీఐపీ, వీఐపీలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎక్కడికక్కడ బారికేడింగ్‌తో పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఈ నెల 18న సచివాలయంలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో వీవీఐపీ, వీఐపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల రాకపోకల మార్గాలను, పార్కింగ్ ప్రదేశాలను, మీడియా పాయింట్ వంటి పలు ప్రదేశాలను పరిశీలించి, తగిన ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ నెల 19న వెలగపూడి సచివాలయం వెనుక భాగంలో నిర్వహించే డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత కార్యక్రమ నిర్వహణ ప్రదేశాన్ని పరిశీలించి, పలు సూచనలు చేశారు. తుళ్లూరు డీఎస్పీ మురళీ కృష్ణ, ఎస్‌బీ సీఐ అలహరి శ్రీనివాసరావు, తుళ్లూరు సీఐ కొంకా శ్రీనివాసరావు, తుళ్లూరు ట్రాఫిక్ సీఐ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

స్త్రీ శక్తి.. సూపర్

(5వ పేజీ తరువాయి)

ఆదరణ లభిస్తోంది. జిల్లాలో పెద్దఎత్తున మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించేందుకు ముందుకు వస్తున్నారు. మహిళా ప్రయాణికుల సంఖ్య రోజురోజుకు గణనీయంగా పెరుగుతున్నా ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ యంత్రాంగం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటోంది. జీరో టిక్కెట్లు జారీ చేస్తూ రోజు వారీ ఎంత మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారో నమోదు చేస్తోంది. భవిష్యత్తులో మరింతగా పెరిగే ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా అదనపు బస్సులను సిద్ధం చేసుకోవడంపై ఆర్టీసీ దృష్టి సారించింది. ఇదిలా ఉంటే స్త్రీశక్తి పథకం అమలయ్యాక జిల్లాలో తిరిగే హైటెక్ బస్సుల్లో ఆక్యుపెన్సీలో స్వల్ప స్థాయి తగ్గుదల కనబడుతోంది. మొత్తం ఉన్న బస్సుల్లో హైటెక్ బస్సుల సంఖ్య అతి స్వల్పంగా ఉండడంతో అది ఆర్టీసీ ఆదాయంపై పెద్దగా ప్రభావం చూపదనే అభిప్రాయాన్ని యంత్రాంగం వ్యక్తం చేస్తోంది. ఉదయం 8 గంట నుంచి 11 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకు మహిళల రద్దీ బస్సుల్లో ఎక్కువగా ఉంటోందని ఆర్టీసీ వర్గాలు తెలిపాయి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.45 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	139, 150, 157
చికెన్ విత్ స్కిన్(కిలో)	264.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	274.00

నవోదయలో నేరుగా 11వ తరగతి ప్రవేశం

చిలకలూరిపేట, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా మద్దిరాలలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 11వ తరగతి కామర్స్ గ్రూపులో భర్తీకాని 19 సీట్లకు ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా ప్రవేశం కల్పించనున్నట్లు ప్రిన్సిపల్ నల్లూరి నరసింహారావు ఆదివారం తెలిపారు. ఆసక్తి గల ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు తమను సంప్రదించాలని కోరారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వారే కాక ఇతర జిల్లాల విద్యార్థులకు ఆహ్వానం పలికారు.

జాతీయ రహదారిపై లారీ దగ్ధం

యడ్లపాడు, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా యడ్లపాడు మండల పరిధిలో వంకాయలపాడు, బోయపాలెం మధ్య జాతీయ రహదారి సర్వీసు మార్గంలో వెళ్తున్న లారీ అగ్నికి ఆహుతైంది. ఆదివారం తెల్లవారు జామున ఈ ఘటన చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం.. చిలకలూరిపేట నుంచి గుంటూరు వైపు వెళ్తున్న లారీ వంకాయలపాడు గ్రామాన్ని దాటి బోయపాలెం గ్రామాన్ని సమీపిస్తుండగా ఇంజన్‌లో నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో లారీ పూర్తిగా దగ్ధమైంది. లారీలో గుడ్డిపత్తిని తరలిస్తుండగా సాంకేతిక లోపం తలెత్తి ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. అయితే లారీకి సంబంధించిన వారు సాయంత్రం వరకు ఎవరూ అందుబాటులోకి రాలేదు.

సాగర్‌కు పోటెత్తిన వరద

● 26 క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల



26 క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

విజయపురిసౌత్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎగువున ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కు వరద నీరు పోటెత్తింది. ఆదివారం శ్రీశైలం నుంచి 2,40,313 క్యూసెక్కుల నీరు వచ్చి చేరడంతో ప్రాజెక్ట్ అధికారులు 26 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. సాగర్ జలాశయం నీటిమట్టం 588.50 అడుగులు ఉంది. ఇది 307.57 టీఎంసీలకు సమానం. కుడి కాల్వ ద్వారా 9,500, ఎడమ కాలువ ద్వారా 3,090, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 32,886, 16 క్రస్ట్‌గేట్లను 5 అడుగులు, 10 క్రస్ట్‌గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 2,74,248 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400, ఎల్ఎల్‌సీ ద్వారా 300, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్ 3,22,424 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ అండ్ సర్వేయర్స్ అసోసియేషన్

జిల్లా అధ్యక్షుడిగా ఉన్నం వేణుగోపాలరావు



నూతన అధ్యక్షుడిని అభినందిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి

నరసరావుపేట రూరల్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా లైసెన్స్‌డు ఇంజనీర్స్ అండ్ సర్వేయర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఉన్నం వేణుగోపాలరావు ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. మోక్షగుండం విశ్వేశ్వరాయ జయంతిని ఆదివారం మాచర్ల పట్టణ సమీపంలో న్యూటన్స్ ఇన్‌స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సభను ముఖ్య అతిథి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, కళాశాల సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, మాచర్ల ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ ఇంజనీర్లు అందరూ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పిడుగురాళ్ల, సత్తెనపల్లి, దాచేపల్లి, గురజాల ఇంజనీర్లు నరసరావుపేట ఇంజనీర్ ఉన్నం వేణుగోపాలరావును లైసెన్స్‌డు ఇంజనీర్స్ అండ్ సర్వేయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవగంగా ఎన్నుకున్నారు. ఏపీ ఓటీపీ జనరల్ సెక్రటరీ షైనేని లక్ష్మణ్, గౌరవ అధ్యక్షుడు నాగ శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి బొందిలి శ్రీనివాస్ సింగ్, సీనియర్ ఇంజనీర్ జి.పి.రంగయ్య , యర్రం అనిల్ తదితరులు వేణుగోపాల్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు.

తీరంలో యువకులను రక్షించిన గజ ఈతగాళ్లు

బాపట్లరూరల్, సెప్టెంబరు14 (ఆంధ్రజ్యోతి): బాపట్ల మండలం సూర్యలంక సముద్ర తీరంలో ముగ్గురు యువకులు అలలకు కొట్టుకుపోయారు. గమనించిన గజ ఈతగాళ్లు, పోలీసులు వారిని రక్షించి ఒడ్డుకు చేర్చారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ సూర్యలంక తీరంలో నిర్ణయించిన ప్రదేశాలలో మాత్రమే పర్యాటకులు స్నానాలు ఆచరించాలని తెలిపారు.

వలస కూలీ దంపతుల ఆత్మహత్యాయత్నం

తెనాలి క్రైం, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కూలి పనుల కోసం విజయనగరం జిల్లా నుంచి వలస వచ్చిన దంపతులు కుటుంబ కలహాల నేపథ్యంలో ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. ఈ ఘటన ఆదివారం తెనాలి బాలాజీ రావుపేటలో చోటుచేసుకుంది. త్రీ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. విజయనగరానికి చెందిన అనకాపల్లి ప్రసాద్, అనురాధ భార్యభర్తలు. ఐదేళ్ల క్రితం కూలి పనుల కోసం తెనాలికి వలస వచ్చి బాలాజీరావుపేటలో నివాసం ఉంటున్నారు. వీరికి ఐదు, నాలుగు సంవత్సరాల వయసు గల ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. సాయంత్రం పక్కంటి వారు.. వారి

ఆందోళనకరంగా భార్య పరిస్థితి

ఇంటిలోకి వెళ్లగా భార్యభర్తలు ఇద్దరూ అపస్మారక స్థితిలో పడిఉన్నారు. తోటి వారి సాయంతో వెంటనే వాళ్లను తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. భార్య ఆరోగ్య స్థితి కొంత ఆందోళనగా ఉంది. కేసు నమోదు చేసి, విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



రియల్ ఎస్టేట్

➡ గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ఫ్లాట్స్ & UDA అప్రూవ్ ఫ్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మన్నెం లతీష్ గౌడ్. ఫోన్ : 9848986831

SJA-228

PLOT FOR SALE

➡ గుంటూరునుండి సత్తెనపల్లి వెళ్ళే 4 లైన్ హైవే కంటెపూడి గ్రామం ఇళ్ళను ఆనుకొని వున్న వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర॥ 9866888668

AJG-248864

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

➡ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర:88024 89999

AJB-235805

అద్దెకు

➡ తెనాలి చెంచుపేట గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురు U.D.A అప్రూవల్ కలిగిన కమర్షియల్ బిల్డింగులో గ్రౌండ్, 1st ఫ్లోర్ కలిపి 5000 SFT, కాలేజీలకు బ్యాంకులకు, ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 8639786337

AJG-239695

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు

99854 03281


సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మింపబడిన /క్లెయిమ్స్‌కు, దట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడిఓటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ళ	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	91103 23914
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	97048 67908
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

PM SHRI SCHOOL JAWAHAR NAVODAYA VIDYALAYA

MADDIRALA (V), CHILAKALURIPET (M), PALNADU (GUNTUR) DISTRICT (A.P) PIN : 522616, PHONE NO : 08647-2552323

WALK-IN-INTERVIEW

Walk-In-Interview for the below mentioned posts purely on Part-Time basis at PM Shri School Jawahar Navodaya Vidyalaya, Maddirala, Palnadu District (Andhra Pradesh).

SI.No	Name of the Post	Nature of appointment and remuneration	No. of Posts	Qualification
01	PGT Computer Science/IT	Contract (Consolidated remuneration of (Rs.35750/- per month)	01	**Essential Qualifications:** 1. M. Sc. (Computer Science / IT) / MCA from a recognized university. OR M.E. or M. Tech (Computer Science / IT) from recognized university / institute. 2. B.Ed. Degree **Desirable:** (a) Experience as PGT in the recognized institutions in the concerned subject. (b) Experience of working in a residential school. (c) Knowledge of Computer **Age:** Not exceeding 50 years as on 01-06-2025
02	Yoga Trainer	Part Time (Rs.12500/- per month)	01	M.P.Ed or B.P.Ed with specialization or certification in Yoga. One year Diploma in Yoga from a recognized University / Institute. Bachelor of Nat Naturopathy and Yogic Science (BNYS). Teaching experience in the relevant field in a recognized university / college is desirable.
03	Bharathanatyam / Kuchipudi Trainer	Part Time (Rs.20000/- per month)	01	Post Graduate Degree/ Bachelor's Degree / Diploma / Certificate Course with specialization in concerned subject. Teaching Experience in the relevant field in a recognized university / college is desirable.
04	A) Keyboard Trainer B) Flute Trainer	Part Time (Rs.20000/-per month)	01	Post Graduate Degree/Bachelor's Degree / Diploma / Certificate Course with specialization in concerned subject. Teaching Experience in the relevant field in a recognized university / college is desirable.
05	A) Kabbaddi Coach B) Volley Ball Coach C) Hand Ball Coach D) Athletic Coach	Part Time (Rs.1250/-per session)	01	Post Graduate Degree/Bachelor's Degree/ Diploma / Certificate Course with specialization in concerned subject. Coaching Experience in the relevant field in a recognized university / college is desirable.
06	Self Defense Trainer (Female)	Part Time Part Time (Rs.12500/-per month)	01	A female candidate with Post Graduate Degree / Bachelor's Degree / Diploma / Certificate Course with specialization certificate as a self-defense trainer with Black belt in any of the Martial Arts (Judo / Karate / Taekwondo

Willing Candidates can attend the walk-in-interview on **18.09.2025 at 09.00 AM** along with all the Original documents & a set of xerox copies thereof and One Colour Passport size photograph without fail.

1. Candidates who appointed on part time basis will work up to 31.03.2026 with usual breaks.

Note: Jawahar Navodaya Vidyalya is located just 07 Kms away from Chilakaluripet city towards Kotappa Konda.

Sd/- **PRINCIPAL**

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11225 | 99854 01330
99854 01690 | 99854 77867

రేపు అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

మాచవరం, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): మాచవరంలో ఈనెల 16వ తేదీన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్టు తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు ఆదివారం తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, డివిజన్ స్థాయి అధికారులు హాజరుకానున్నట్టు ఆయన తెలిపారు. మండలంలోని అధికారులు వారి శాఖలకు సంబంధించి సమాచారంతో హాజరు కావాలని ఆయన తెలిపారు.

ఎస్పీ కృష్ణారావుని కలిసిన సీఐ అచ్చియ్య



ఎస్పీ కృష్ణారావుకు క్రోటాన్ మొక్కను అందజేస్తున్న సీఐ అచ్చియ్య

అమరావతి, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి) పల్నాడు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బి.కృష్ణారావును అమరావతి సీఐ అచ్చియ్య ఆదివారం నర్సరావుపేటలోని ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు.

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు



శైలజ (ఫైల్)

మాచర్ల, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): మాచర్ల పట్టణానికి చెందిన వివాహిత అదృశ్యంపై పట్టణ పోలీస్‌స్టేషన్లో ఆదివారం కేసు నమోదైంది. పట్టణంలోని 13వ వార్డుకు చెందిన దేవినేడి శైలజ గత శనివారం ఉదయం ఎవరికీ చెప్పకుండా ఇంటినుంచివెళ్లింది. కుటుంబసభ్యులు బంధువుల వద్ద ఆరాతీసినా ఆచూకీ లభ్యం కాలేదు. శైలజ తల్లి గురవమ్మ ఆదివారం పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంక్షిప్తం...

● మాచర్ల రూరల్, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆదివారం తహసీల్దార్ కిరణ్‌కుమార్ తనిఖీ చేశారు. విద్యార్థినులకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిష్టర్‌ను పరిశీలించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు.

● దుర్గి: దుర్గిలోని గ్రంథాలయానికి ఆదివారం శివశ్రీ చారిటబుల్ సంస్థ రెండు కంప్యూటర్లు, టీవీ సెట్ అందించింది.

● విజయపురిసౌత్: ప్రతి ఒక్కరూ దేవుని మార్గంలో పయనించాలని నల్గొండ విశ్రాంత పీఠాధిపతి గోవింద జోజి అన్నారు. ఆదివారం స్థానిక సాగరమాత ఆలయంలో ఏసుక్రీస్తు జూబ్లీ - 2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గోవిందజోజి భక్తులకు దైవ సందేశం అందించారు. కార్యక్రమంలో ఆలయ విచారణ గురువులు జోసఫ్ బాలసాగర్ పాల్గొన్నారు.

● రాజుపాలెం: మండలంలోని గణపవరం గ్రామ అభివృద్ధికి సహకరించిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటానికి ఆ గ్రామ టీడీపీ నాయకులు ఆదివారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎంపీ పంపిన ప్రొక్లెయిన్‌తో గ్రామంలోని అన్ని సామాజిక వర్గాలకు చెందిన శ్మశానవాటికలు, లింకురోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థల పునరుద్ధీకరణ, బెల్లంకొండ మేజర్ కెనాల్ కింద ఉన్న కాలువల ఆధునీకరణ వంటి అభివృద్ధి పనులను చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ నేతలు పాల్గొన్నారు.

● సత్తెనపల్లి రూరల్: అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని భీమవరం ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్త యాంపొంగు మరియదాసు (30) కుటుంబానికి గ్రామ పార్టీ ఆర్థికసాయాన్ని అందజేసింది. పార్టీ నాయకులు కొల్లు మల్లేశ్వరరావు ఆదివారం మరియదాసు మృతదేహానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

● సత్తెనపల్లి: పట్టణంలో ఆదివారం కూడా జోరువాన కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో పట్టణంలోని తోపుడు బండ్ల వ్యాపారులు, చిరు వ్యాపారులు ఇబ్బంది పడ్డారు. ఎండలతో సతమతమయిన ప్రజలు రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో సేద తీరారు. ఈ వర్షం తమకు ఎంతో ఉపయోగ పడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

● క్రోసూరు: క్రోసూరులో ఓ నిరు పేద నూతన వధూవరులకు వివాహం సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు మొగల్‌జాన్ ఆర్థిక సాయాన్ని అందజేసి ఆశీర్వదించారు.

కృష్ణానదికి పెరిగిన వరద.. అప్రమత్తంగా అధికారులు

అచ్చంపేట, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): అచ్చంపేట మండల నదీతీర గ్రామాల్లో కృష్ణానదికి వరద పెరగటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. నదీ తీర గ్రామాల్లోని మత్స్యకారులను హెచ్చరించడంతో.. వారి పడవలను ఒడ్డుకు చేరవేశారు. వరద వల్ల మాదిపాడు, తాడువాయి తదితర గ్రామాల్లోని ప్రయాణికులను చేరవేసే పడవలను నిలిపివేశారు.

పులిచింతలకు 3,02,629 క్యూసెక్కుల నీటి విడుదల

రెంటచింతల, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని కృష్ణానదిపైనున్న నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు చెందిన 20 రేడియల్ క్రస్ట్‌గేట్లలో 14 గేట్లను 4 మీటర్లు, 1 గేట్‌ను 2.5 మీటర్లు ఎత్తి పులిచింతలకు 3,02,629 క్యూసెక్కుల నీటిని విడుదలచేస్తున్నట్లు ఎస్ఈ కె.వెంకటరమణ, చెప్పారు. వరద నీరు వస్తుండడంతో విద్యుదుత్పాదన నిలిపివేశామన్నారు. ఎగువన వున్న సాగర్ నుంచి 3లక్షల 5వేల క్యూసెక్కుల నీరు వస్తుందన్నారు. రిజర్వాయర్‌లో 74.58 మీటర్ల మేర నీరుండగా ఈ నీరు 6.462 టీఎంసీలకు సమానమన్నారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో ఆదివారం 42.57 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 3,12,695 క్యూసెక్కుల నీరు పులిచింతల ప్రాజెక్టుకు వచ్చి చేరుతోందని తెలిపారు. ప్రాజెక్టు నుంచి 3,19,094 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

చినుకుపడితే చిత్తడే



కారంపూడి, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): కారంపూడిలోని ఆదినారాయణ కాలనీలో వీధులన్నీ మట్టి రోడ్లు కావడంతో వర్షం పడితే చిత్తడిగా మారుతున్నాయి. వర్షం పడితే నీరు నిలిచి రోడ్డు బురదమయమై, ఈ దారిలో ప్రయాణించే పాదచారులు, ద్విచక్ర వాహనదారులు జారిపడుతున్నారు. కాలనీ ఏర్పడి 30 ఏళ్ల గడిచినా ఇక్కడి రోడ్లపై గ్రామ పంచాయతీ గాని, మండల పరిషత్ అధికారులు గానీ కనీసం దృష్టి సారించట్లేదని స్థానికులు పేర్కొంటున్నారు. నేతలు ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికల సమయంలోనే తమ కాలనీని సందర్శిస్తున్నారని, ఆ తరువాత తమ బాగోగులు చూసే వారే కరువయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార యంత్రాంగం స్పందించి కాలనీ రోడ్లను బాగుచేయాలని వారు కోరుతున్నారు.





చిత్తడిగా మారిన ఆదినారాయణ కాలనీ వీధులు

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

విజయపురిసౌత్, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేయడంతో తామంతా నష్టపోయామని, తమ సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూడాలని టీచర్స్ ఫెడరేషన్ నేతలు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డిని కోరారు. ఆదివారం అలుగురాజుపల్లిలో ఎమ్మెల్యేని కలిసి వినతిపత్రం అందించారు.

విలువలు లేని వ్యక్తి జగన్‌రెడ్డి

● టీడీపీ సీనియర్ నేత యాగంటి

మాచర్ల, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కనీస విలువలు లేని వ్యక్తి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని టీడీపీ సీనియర్ నేత యాగంటి మల్లికార్జునరావు విమర్శించారు. ఆదివారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, అమరావతి పరిరక్షణ ఉద్యమాన్ని జగన్ ఎంతో రాక్షసంగా అణచివేయాలని చూశాడని, ఇప్పుడు జే-టర్న్ తీసుకోవడం వెనుక కుట్ర ఉందన్నారు. అమరావతిపై రివర్స్ డ్రామాకు జగన్ తెరలేపారని ప్రజలు దీన్ని గమనించాలని ఆయన కోరారు.

సత్రశాల ఆలయంలో ఆర్డీవో మురళీ కృష్ణ ప్రత్యేక పూజలు

రెంటచింతల, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని శ్రీగంగాభ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి ఆలయాన్ని ఆదివారం ఆర్డీవో మురళీకృష్ణ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాశస్త్యాన్ని ఈవో రామిరెడ్డి ఆర్డీవో కు వివరించారు. ఆలయ పూజారి శర్మ ఆర్డీవో దంపతులకు ఆశీర్వచనాలను అందచేశారు. కార్యక్రమంలో కీసర వేణుగోపాలరెడ్డి, వీఆర్వో శ్రీనివాసరావు తదితరులున్నారు.

కలెక్టర్ కృతికా శుక్లాకు అభినందనలు



కలెక్టర్ కృతికా శుక్లాకు అభినందనలు తెలుపుతున్న గ్రామ రెవెన్యూ అధికారుల అసోసియేషన్ నేతలు

మాచర్ల, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కృతికాశుక్లాకు జిల్లా గ్రామరెవెన్యూ అధికారుల అసోసియేషన్ నేతలు అభినందనలు తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆరుమళ్ల నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏవి రఘునాదబాబు, జిల్లా సహాధ్యక్షుడు షేక్ ఖాజావలి, సత్తెనపల్లి డివిజన్ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారులు సురేశ్, వెంకటేశ్వర్లు, మాబువలి తదితరులు పాల్గొన్నారు.

వర్ల సాగర్‌బాబు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నకరికల్లు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుదాఘాతానికి గురై వికలాంగుడిగా మారిన వర్ల సాగర్ బాబు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పీడీఎం జిల్లా అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి కోరారు. ఆదివారం చేజర్లలో వర్ల సాగర్‌బాబు కుటుంబసభ్యులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలను పీడీఎం, ప్రజాసంఘాల నేతలు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గాడిదమళ్ళ పిచ్చారావు, బాణావత్ కొండలు నాయక్, దుర్గా బాయి, సాగర్ కుటుంబ సభ్యులు వీరమ్మ, కెజియాలు పాల్గొన్నారు.

నాగార్జున కొండపై పర్యాటకుల సందడి

● లాంచీ స్టేషన్ ఆదాయం రూ.78 వేలు



నాగార్జున కొండను సందర్శించి వస్తున్న పర్యాటకులు

విజయపురిసౌత్, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండకు ఆదివారం పర్యాటకులు పోటెత్తారు. స్థానిక లాంచీస్టేషన్ నుంచి నాగార్జునకొండకు లాంచీలలో చేరుకొని, కొండపై మ్యూజియంను తిలకించారు. అనంతరం అనుపులోకి అశ్వమేధ యజ్ఞశాలను, శ్రీచైత్యం, యాంపి థియేటర్, శ్రీరంగనాథస్వామి ఆలయాన్ని వీక్షించారు. అనంతరం ఎత్తిపోతల జలపాతం అందాలను తిలకించారు. లాంచీల ద్వారా పర్యాటకశాఖకు రూ.78వేల ఆదాయం వచ్చిందని లాంచీ యూనిట్ అధికారులు తెలిపారు.

లోలెవల్ చప్టాలపై వర్షపు నీరు.. నిలిచిన ఆర్టీసీ సర్వీసులు

పెదకూరపాడు, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): గత రాత్రి కురిసిన వర్షాలకు పెదకూరపాడు మండలంలోని పరస, కంభంపాడు గ్రామాల మధ్య ఉన్న లోలెవల్ చప్టాలపై వర్షపునీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆయా గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. గుంటూరు నుంచి పెదకూరపాడు మండలంలోని 75తాళ్ళూరు వచ్చే ఆర్టీసీ బస్సులు వాగులు పొంగి ప్రవహించటంతో నిలిపివేశారు. దశాబ్దాల క్రితం కంభంపాడు సమీపంలో ఆర్‌అండ్‌బీ రోడ్డు వాగుపై నిర్మించిన బ్రిడ్జి కూడా ప్రమాదభరితంగా ఉంది. వర్షపు నీరు బ్రిడ్జి అంచుకు చేరటంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు లోలెవల్ చప్టాలపై దృష్టి సారించి ప్రజలకు, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మహిళా సాధికారితకు ప్రభుత్వం పెద్దపీట

● ఎమ్మెల్యే జూలకంటి సతీమణి శోభారాణి



కార్యక్రమంలో మాట్లాడుతున్న శోభారాణి

వెల్దుర్తి, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారితకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి అన్నారు. ఆదివారం స్థానిక జడ్పీ హైస్కూల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమం వంద రోజులు ముగిసిన సందర్భంగా వేడుకల్లో ఆమె పాల్గొన్నారు.

ప్రమాదకరంగా కల్వర్టు



అచ్చంపేటలోని శ్రీనివాస నర్సింగ్‌హోమ్ సమీపంలో ప్రమాదకరంగా మారిన కల్వర్టు

అచ్చంపేట, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): అచ్చంపేటలోని శ్రీ శ్రీనివాస నర్సింగ్ హోమ్ పక్కన గ్రామ కచేరి వద్ద ఉన్న కల్వర్టు ప్రమాద భరితంగా మారింది. ఈ రోడ్డు ద్వారా ద్విచక్ర వాహనదారులు నిత్యం తిరుగుతుంటారు. ఎంతో మంది ఈ కల్వర్టు వద్ద ప్రమాదానికి గురయ్యారు. రోడ్డుకు సగానికి పైగా కల్వర్టు కూలిపోయినా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్నా ప్రయోజనం లేకపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్త చేశారు. పంచాయతీ అధికారులు తక్షణమే కలుగజేసుకొని నూతన కల్వర్టును నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

హిందీ దివస్ సందర్భంగా అధ్యాపకుడికి సత్కారం



హిందీ అధ్యాపకుడు మహబూబ్ సుభానీని సత్కరిస్తున్న నిర్వాహకులు

క్రోసూరు, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): హిందీ దివస్ సందర్భంగా క్రోసూరుకు చెందిన సీనియర్ హిందీ అధ్యాపకుడు షేక్ మహబూబ్ సుభానీకి ఘనసత్కారం జరిగింది. విజయవాడకు చెందిన ఏపీఎంపీఏ సంస్థ ఆయనను ఉత్తమ అధ్యాపకుడిగా గుర్తించి అవార్డు అందజేసింది. ఆదివారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఆయనను సత్కరించారు.

మాచర్ల - జమ్మలమడక రాకపోకలు నిలుపుదల

● వరదనీటి ఉధృతిని పరిశీలించిన ఆర్డీవో

మాచర్ల రూరల్, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): మాచర్ల నుంచి జమ్మలమడకకు రాకపోకలను అధికారులు నిలిపివేశారు. శనివారం కురిసిన భారీ వర్షానికి మాచర్ల - జమ్మలమడక రహదారిలోని చంద్రవంక ఉధృతంగా ప్రవహిస్తోంది. చప్టాపై నుంచి పొంగిపొర్లుతున్న వరదనీటి ఉధృతిని ఆదివారం గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, తహసీల్దార్ కిరణ్‌కుమార్‌లు పరిశీలించారు. రాత్రి వేళ రెవెన్యూ సిబ్బందిని కాపలా ఉంచారు. కార్యక్రమంలో ఆర్ఐ ఇంటూరి అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



చంద్రవంక ఉధృతిని పరిశీలిస్తున్న ఆర్డీవో మురళీకృష్ణ

బాక్సింగ్‌లో ఏపీఆర్‌జేసీ విద్యార్థుల సత్తా

విజయపురిసౌత్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ జోనల్ బాక్సింగ్ ఛాంపియన్‌లో స్థానిక ఏపీఆర్‌జేసీ విద్యార్థులు సత్తాచాటారు. నంద్యాల జిల్లాలో ఈనెల 13వ తేదీన జరిగిన ఇంటర్ జోనల్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో కళాశాల ద్వితీయ సంవత్సరం బీఎస్సీ విద్యార్థి భరత్‌రెడ్డి ప్రథమం స్థానాన్ని కైవసం చేసుకొని బంగారుపతకం, బీకాం విద్యార్థి ఎస్‌కే నజీర్ ద్వితీయస్థానాన్ని దక్కించుకొని వెండి పతకాన్ని పొందాడు. వీరు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ నయీంభాను, అధ్యాపకులు అభినందించారు.



గోల్డ్ మెడల్‌తో భరత్‌రెడ్డి



సిల్వర్ మెడల్‌తో నజీర్



ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావును కలసిన శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు

స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

● గోడు వెళ్ళ బోసుకున్న కార్మికులు

దాచేపల్లి, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): పెదగార్లపాడు శ్రీసిమెంట్ ఫ్యాక్టరీలో ప్రారంభం నుంచి పనిచేస్తున్న కార్మికులను తొలగించి ఇతర రాష్ట్రాల కూలీలను తెచ్చి పనులు చేయించుకోవటం సరికాదని, గతంలో పనిచేసేవారికే ఉపాధి అవకాశాలు కల్పించాలని, స్థానికులకే అండగా ఉంటామని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కార్మికులకు భరోసా ఇచ్చారు. ఆదివారం దాచేపల్లి ఆర్‌అండ్‌బీ బంగ్లాలో శ్రీసిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు ఎమ్మెల్యేని కలసి తమకు జరిగిన అన్యాయాన్ని ఏకరువు పెట్టారు. తాము జీవనోపాధి కోల్పోతున్నామని వాపోయారు. స్థానికంగా ఉన్న 70మందిని తొలగించారని తెలిపారు. తమను అర్థంతరంగా పనుల్లో నుంచి తొలగించటంతో తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. కార్మికులకు అండగాఉంటామని యరపతినేని హామి ఇచ్చారు.

దేవదాయశాఖ పరిధిలోకి మల్లాది వెంకన్న ఆలయం

అమరావతి, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మల్లాది గ్రామంలో పేరుగాంచిన వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని దేవాదాయశాఖ పరిధిలోకి తీసుకుంటున్నట్లు ఈఓ ఆర్ సూర్యనారాయణ తెలిపారు. గతంలో ఏలూరి మంగాయమ్మ సింగిల్ ట్రస్టీగా ఆలయ నిర్వాహణ జరిగేది. ఆలయానికి వార్షిక ఆదాయం సుమారు రూ.7 లక్షల వరకు వస్తున్నట్లు తెలిసింది. ఇక నుంచి ఆలయాన్ని సందర్శించిన భక్తులు స్వామివారికి సమర్పించే విరాళాలు, కానుకలు దేవస్థానంలో సమర్పించి దేవాదాయశాఖ వారు ఇచ్చే రశీదును తీసుకోవాలని సూర్యనారాయణ తెలిపారు.

పట్టణ వడియరాజుల సంఘ కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులను అభినందిస్తున్న ఏఎంసీ చైర్మన్ వీరస్వామి తదితరులు

పిడుగురాళ్ల, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పట్టణ వడియరాజుల నూతన కార్యవర్గం ఎన్నిక సమావేశం ఆదివారం లెనిన్‌నగర్‌లో జరిగింది. మార్కెట్ యార్డు చైర్మన్ తురకా వీరస్వామి, బత్తుల శ్రీను, వేముల ఆంజనేయులు, కుంచపు గంగరాజు, వల్లెపు రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన వడియరాజుల ఆత్మీయ సమావేశంలో సుమారు 500 మంది హాజరయ్యారు. గౌరవ అధ్యక్షులుగా బత్తుల శ్రీనివాసరావు, అధ్యక్షులు దేవళ్ల రాంబాబు, ఉపాధ్యక్షులుగా గుంజా రవి, సైదారావు, ప్రధాన కార్యదర్శిగా కుంచపు శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, తురకా నరసింహారావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా బత్తుల ఇన్నయ్య, ఓర్సు ప్రభాకర్, కోశాధికారిగా ఉప్పుతల మాణిక్యరావు, పట్టణ యూత్ అధ్యక్షులుగా గుంజా కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా నంద్యాల సురేష్, చల్లా రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా కొమెర శ్రీనివాసరావు, తదితరులను ఎన్నుకోవడం జరిగింది. సమావేశంలో వేముల సాంబయ్య, చల్లా గిరి, దేవళ్ల కామేశ్వరరావు, బత్తుల వెంకటేశ్వర్లు, కుంచపు నాగలింగేశ్వరరావు, తమ్మిశెట్టి రామయ్య, ఓర్సు శ్రీను, తురకా ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుకు అభినందన

పిడుగురాళ్ల, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ హైస్కూల్‌లో 1991-92 పదో తరగతి పూర్వవిద్యార్థులు ఆదివారం స్థానిక కొనకండ్ల కాంప్లెక్స్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 1991-92బ్యాచ్ పట్టణ టీడీపీ అధ్యక్షుడిగా ఎంపికైన పిల్లి చెన్నారావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జొన్నలగడ్డ రమేష్, వున్నం వెంకట్రావు, కొనకండ్ల హనుమంతు, వివేకానందరెడ్డి, నీరుమళ్ల సత్యం, కాకుమాను మోహన్, మస్తాన్, గోళ్ల శ్రీనివాసరావు, ఉదయగిరి పాండురంగారావు, కె.లాబాను, కాంద్రకుంట శ్రీనివాస్, మోటమర్రి శేషు, నారెబోయిన వెంకటేశ్వర్లు, కొలిశెట్టి హనుమంతరావు ఉన్నారు.

పాండురంగ శ్రీనుకు బీజేపీ నేతల సత్కారం

పల్నాడు జిల్లా వాణిజ్యవిభాగం అధ్యక్షుడిగా ఎన్నికైన పాండురంగ శ్రీనును ఆదివారం పట్టణ బీజేపీ నాయకులు ఘనంగా సత్కరించారు. నాలుగు పర్యాయాలు పట్టణ టీడీపీ అధ్యక్షుడిగా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషిచేసిన శ్రీనును జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా నియమించడం హర్షణీయమని వెంకయ్య, కట్టమూరి ఉమామహేశ్వరరావు, అత్తలూరి రాము తెలిపారు.

అనసూయకు ఎమ్మెల్యే బ్రహ్మనందరెడ్డి నివాళులు

మాచర్ల, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): ఇటీవల అనారోగ్యంతో మరణించిన పట్టణంలోని 22వ వార్డుకు చెందిన మునిసిపల్ మాజీ కౌన్సిలర్ దేవళ్ల అనసూయకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి నివాళులర్పించారు. ఆదివారం అనసూయ ఇంటికి వెళ్లి ఆమె కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొమెర దుర్గారావు, మార్కెట్‌యార్డు చైర్మన్ రాజబోయిన మల్లీశ్వరి, వజ్రం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ రంగానికి పితామహుడు విశ్వేశ్వరయ్య

విజయపురిసౌత్, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): దేశంలో ఇంజనీరింగ్ రంగానికి పితామహుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి అన్నారు. విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా మండలంలోని అలుగురాజుపల్లి న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల సెక్రటరీ జున్నా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యాన నిర్వహించిన ఇంజనీరింగ్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు.

ఎంఎన్ ఆస్పత్రి ప్రారంభం

కారంపూడి, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): కారంపూడిలో ఆదివారం ఎంఎన్ ఆసుపత్రిని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ ఆసుపత్రి ప్రారంభంతో కారంపూడి ప్రజలు ఇక చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. కార్యక్రమంలో వైద్యులు శంతన్, చల్లా వెంకటేశ్వరరావు, భవనం నరసింహారెడ్డి, చింతా సాంబయ్య, టీడీపీ నేతలు పంగులూరి అంజయ్య, పుల్లయ్య, గోళ్ల సురేశ్ యాదవ్, చప్పిడి రాము, జాస్తి గంగారావు, తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా జూనియర్ బాల బాలికల కబడ్డీ జట్ల ఎంపిక

సత్తెనపల్లి, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పీఎం రెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఇండోర్‌లో జూనియర్ బాల బాలికల జట్ల ఎంపికలు జరిగాయి. బాలుర విభాగంలో వీ అబూత్‌కుమార్, జీ తేజ, కే గోవర్ధన, ఎస్ శివ, రాముడు, వాసు, శ్రీహరి, షేక్ అలీ, రామకృష్ణా నాయక్, వెంకట నాయక్ శివరామ్, మణి, ప్రసన్న, నాగుల్ మీర, సాంబ, గోపీ, రాఘవ, వెంకి, రిషి, జయప్రకాష్, బాలికల జట్టులో ఎన్ కావేరి, జే లక్ష్మి, బీ కృష్ణశ్రీ, కే దివ్య, కేఎల్ సరిత, నాగమల్లేశ్వరి, తిరుపతమ్మ, రూప, విఘ్నేశ్వరి, స్రవంతి, పుష్పలత, భవానీ, శ్రావణి, భరిత, అక్షయ, డీ శ్రావణి, నవ్య, అశ్వనీలు ఎంపికైనట్టు పల్నాడు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ బాబు, పీడీలు పీ శివరామకృష్ణ, రమాదేవి, మహబూబీలు తెలిపారు. కార్యక్రమంలో దరువూరి నాగేశ్వరరావు, మేదరమెట్ల శేషగిరిరావు, దాసరి కోటేశ్వరరావు, నిమ్మగడ్డ చిట్టిబాబులు పాల్గొన్నారని వారు తెలిపారు.



ఎంపికైన పల్నాడు జిల్లా జూనియర్ బాల బాలికల కబడ్డీ జట్టు



రేపు మెగా కంటి, గుండె వైద్య శిబిరం

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కోడెల ఆరో వర్ధంతిని పురస్కరించుకొని డాక్టర్ కోడెల శివప్రసాదరావు, విజయవాడ కామినేని ఆసుపత్రి, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో 16వ తేదీన ఉచిత కంటి, గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని మందాడి రవి ఆదివారం తెలిపారు. నరసరావుపేట పట్టణంలోని కోటలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉదయం 9గంటలకు వైద్య సేవలు ప్రారంభిస్తామని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు చేస్తామన్నారు. గుండె శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయిస్తామన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11226, 99854 11220 99852 07026

క్లుప్తంగా...

● చిలకలూరిపేట, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఓడరేవు-పిడుగురాళ్ల నాలుగు వరుసల రహదారి అభివృద్ధిలో భూములు కోల్పోయిన పసుమర్రు, బొప్పూడి రైతులు రహదారిపై చేస్తున్న నిరసన దీక్ష ఆదివారం 15వ రోజుకు చేరింది. తమకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించేవరకు పోరాటం ఆపమని రైతులు స్పష్టంచేశారు. బొప్పూడి వద్ద పనులను వారు అడ్డుకుంటున్నారు.

● చిలకలూరిపేట: పట్టణంలో కుమ్మర శాలివాహన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 25సెంట్ల స్థలం కేటాయించాలని, ఆదివారం జరిగిన చిలకలూరిపేట నియోజకవర్గ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వాన్ని సంఘం నాయకులు కోరారు. జిల్లా సంఘం అధ్యక్షుడు నడికుడి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు.

● వినుకొండ టౌన్: శ్రీశ్రీకళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కె.ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి ఈశ్వరి ఆధ్వర్యంలో సాహితీ కిరీటి పురస్కారానికి వినుకొండ జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు, జామవా సమాఖ్య గౌరవ అధ్యక్షుడు జీ కమలారామ్‌ని ఎంపిక చేసినట్లు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబరు 28న హైదరాబాద్‌లో ఈ అవార్డును అందజేస్తారు.

ప్రకటన

నా క్లయింట్స్ అయినటువంటి, నరసరావుపేట పట్టణ కాపురస్తులు లేటు కప్పగంతు వెంకటరామశర్మ గారి కుటుంబ సభ్యులు అయిన 1) కప్పగంతు నరసింహారావు, 2) కప్పగంతు కమల, 3) కప్పగంతు సుబ్బలక్ష్మి, 4) కప్పగంతు భారతి, 5) కప్పగంతు వంశీకృష్ణ, 6) కప్పగంతు వైష్ణవి, 7) సువానం తారకేశ్వరి అను వారలు ఇచ్చిన సమాచారము మేరకు తెలియజేయునది ఏమనగా,

ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థి వెంకటరామశర్మ గారికి చెందినది అనియు, ఆయన అనంతరము అయిన కనిష్ఠ కుమారుడు అయిన దక్షిణామూర్తి గారికి వారసత్వ రీత్యా చెందియుండగా, సదరు దక్షిణామూర్తి అవివాహితుడు అయివుండి శ్రీ బిడుగు వెంకట భుజంగేశ్వరరావు గారికి ది. 2-6-2015వ తేదీన అన్‌రిజిష్టరు వీలునామా ద్వారా చెందజేయగా సదరు దక్షిణామూర్తి గారి మరణానంతరము ఆ వీలునామా అమలు జరిగిన మీదట బిడుగు వెంకట భుజంగేశ్వరరావు గారికి సదరు ఆస్థి చెంది, సదరు బిడుగు వెంకట భుజంగేశ్వరరావు గారు షెడ్యూలు ఆస్థి విషయమై జరిపిన లావాదేవీలు అన్నియు న్యాయ సమ్మతమనియు, అయితే సదరు షెడ్యూలు ఆస్థిలో దక్షిణామూర్తి వారసులమని హక్కు కోరుతూ నా క్లయింట్స్ నరసరావుపేటలోని శ్రీ 13వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో శ్రీ బిడుగు వెంకట దామోదర నాగేశ్వరరావు మరియు ముగ్గురిపై ఓ.ఎస్.నెం. 5/2020 దావాను దాఖలు చేయగా, సదరు దావాను శ్రీ 13వ అదనపు జిల్లా కోర్టు వారు ది. 2-5-2024వ తేదీన సదరు కోర్టు పరిధిలోనికి రాని విషయమై త్రిప్పి పంపగా నా క్లయింట్స్ సదరు దావాను నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో దావా సమోదు నిమిత్తమై దాఖలు చేయగా సదరు ప్రొసీడింగ్స్ సి.ఎఫ్.ఆర్ నెం.2756/2024లో పెండింగ్‌లో ఉన్న తరుణంలో నా క్లయింట్స్ రాజీ పరిష్కారము చేసుకొని శ్రీ బిడుగు వెంకట దామోదర నాగేశ్వరరావు గారి వద్ద రు.34,00,000-00, (అక్షరాలా ముప్పైనాలు లక్షల రూపాయలు) పుచ్చుకొని సదరు దావా ప్రొసీడింగ్స్‌ను నిర్వివాదముగా విరమించుకొనియున్నారు. ఇంతటి నుండి దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిలో నా క్లయింట్లకు గానీ లేదా వారి వారసులకు గానీ ఎటువంటి హక్కులు లేవని రూఢీగా తెలియపరచుచూ ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షెడ్యూలు

నరసరావుపేట రి.డి., నరసరావుపేట స.రి.డి, నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలోగల అరండల్‌పేటలోని ఏంజల్ టాకీసు వెనుక ప్రింటింగ్ ప్రెస్ బజారు నందు, పాత వార్డు నెం.4, కొత్తవార్డు నెం.9, టౌన్ సర్వే నెం.1726 నందు డోర్ నెం.9-2-32 గల ఇంటికి హద్దులు. తూర్పు- పుల్లెల దశరథరామయ్యగారి కుమార్తె పుల్లెల అలివేలమ్మ గారి ఇంటి హద్దు. అ 69.6 లు, దక్షిణం - బెల్లంకొండ నారాయణ మరియు వగైరాల ఇంటి హద్దు. అ 21.0లు, పడమర- దొండేటి సాంబిరెడ్డి గారి భార్య దొండేటి సీలిమ గారి ఇంటి హద్దు. అ 69.0లు, ఉత్తరం-మున్సిపల్ బజారు అ.21.0లు ఈ హద్దుల మధ్య గల చ.గ.162.67ల స్థలము, ఇందులో 37 సం॥ల క్రిందట చ.అ.437లో నిర్మించబడిన ఆర్సీసి డాబా ఇల్లు, తదుపరి 12 సం॥ల క్రితం చ.అ.157లో విస్తరించబడిన ఆర్సీసి డాబా ఇల్లు మరియు మొదటి అంతస్థులో సిమెంట్ రేకులతో నిర్మించబడిన పోర్షన్, అందులోని కరెంట్ మీటర్లు మరియు మున్సిపల్ నీటి కుళాయి తదితర విశిష్ట కలప సామానులతో సహా..

నరసరావుపేట, ది.14-9-2025 — సువానం సత్యసుందర ప్రసాద్, న్యాయవాది, సెల్. 9440540710

వినుకొండలో పలు ఆర్టీసీ సర్వీసులు రద్దు

● డ్రైవర్ల ఆకస్మిక సెలవు
● ఇబ్బందులు పడిన ప్రయాణికులు



బస్సుల కోసం ఎదురుచూస్తున్న మహిళలు, ప్రయాణికులు

వినుకొండ టౌన్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): వినుకొండ ఆర్టీసీలో ఆదివారం పలు సర్వీసుల రద్దుతో ప్రయాణికులు ఇక్కట్లు పడ్డారు. ఇటీవల అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్-సూపర్ హిట్ బహిరంగ సభకు వినుకొండ నుంచి సుమారు 30 బస్సులు వినుకొండ నుంచి బయలుదేరాయి. దీంతో ఆర్టీసీ సిబ్బంది విధులు నిర్వహించగా వారికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వినుకొండ డీఎం మూడు సెలవులు ప్రకటించారు. కాని ఒక యూనియన్ మాత్రం సిబ్బందికి నాలుగు సెలవులు ప్రకటించాలని ఈ నెల 12వ తేదీన ఆర్టీసీ డీఎంకు నోటీసులు అందజేశారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు 4వ సెలవు ఇవ్వడం కుదరదని యూనియన్ నాయకులకు చెప్పారు. దీంతో డ్రైవర్లు కొందరు సెలవులపై వెళ్లగా మరికొందరు సిక్ లీవ్‌లు పెట్టడంతో ఆర్టీసీలో ఆదివారం కొన్ని సర్వీసులు ఆగిపోయాయి. దీంతో ప్రధానంగా విజయవాడ 5.30గంటలకు, 7.30గంటలకు రెండు బస్సులు ఆపివేశారు. దర్శి, ఉల్లగల్లు, భూమాయపాలెం, నరసరావుపేట వెళ్లే బొగ్గరం, ముప్పాళ్ల సర్వీసులను ఆపివేయడంతో ఆ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్సులు లేక ఆర్టీసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే అధికారులు వర్షం కారణంగా సర్వీసులను ఆపినట్లు తెలిపారు. ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ పనులపై ఆ ప్రాంతాలకు వెళ్లేందుకు మహిళలు పెద్దఎత్తున డిపోకు చేరుకున్నారు. ఆగస్టు 15వ తేదీన స్త్రీ శక్తి పథకం ప్రారంభమైన నాటి నుంచి సర్వీసు రద్దు దాఖలాలు లేవు. నేడు ఆదివారం వర్షం వంకతో సర్వీసులు ఆపడం ఏమిటంటూ ఆర్టీసీ డిపో మేనేజర్‌పై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వినుకొండ ఆర్టీసీలో నెలకొన్న యూనియన్ సమస్యలను పరిష్కరించి ఆటంకం లేకుండా డిపో పరిధిలో ఉన్న 30 రూట్‌ల్లో బస్సులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ విషయంపై ఆర్టీసీ డిపో మేనేజర్ నాగేశ్వరరావును వివరణ కోరగా వినుకొండ డిపో పరిధిలో 180 కండక్టర్లకు సుమారు 30మంది, 140మంది డ్రైవర్లకు గాను 15మంది అవసరం ఉందని, సిబ్బంది లేక డబుల్ డ్యూటీలు వేయాల్సి వస్తోందన్నారు. సిబ్బంది లేకపోవడంతో ఆదివారం 10 సర్వీసులను నిలుపుదల చేసినట్లు ఆయన తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా యూనియన్ నాయకుల సహకారంతో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా బస్సులు నడుపుతామని ఆయన తెలిపారు.

వైసీపీ కంటే నాలుగు రెట్లు అధికంగా సీఎంఆర్ఎఫ్ సాయం

● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన 14నెలల్లో వైసీపీ కంటే 4రెట్లు అధికంగా సీఎంఆర్ఎఫ్ సాయం అందించామని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీలో భాగంగా ఆదివారం వినుకొండ చీఫ్ విప్ కార్యాలయంలో ఆయన 204మంది లబ్ధిదారులకు రూ.1,20,68,518లు విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం జీవీ మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్లలో ఇచ్చిన మొత్తాన్ని తొలి ఏడాదిలో అధిగమించామని, అడిగిన వారికి లేదనకుండా సీఎం చంద్రబాబు ఆపన్నహస్తం అందిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.500 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. నియోజకవర్గంలో 1036మందికి రూ.7.18 కోట్ల సాయం అందించడం జరిగిందన్నారు. దేశంలోనే ఆదర్శంగా నిలిచిపోయేలా రూ.25లక్షలతో ఆరోగ్య బీమా తెస్తున్నారని, ఇకపై ఖరీదైన వైద్యసేవలకు కూడా ఎవరూ భయపడాల్సిన పరిస్థితి ఉండదన్నారు. వైసీపీ పాలనలో ఐదుసార్లు ఆర్టీసీ బస్ చార్జీలు పెంచారని, ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలందరికీ ఉచిత బస్ సౌకర్యం కల్పించిందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, కౌన్సిలర్లు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్న జీవీ ఆంజనేయులు

వైసీపీ మళ్లీ రాదు... అమరావతి ఆగదు

మళ్లీ అధికారంలో వస్తామంటూ జగన్, సజ్జల, వైసీపీ నేతలు చేస్తున్న ప్రకటనలపైనా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు చురకలు వేశారు. చెక్కుల పంపిణీ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాడు ఎన్నికల ముందు అమరావతి రాజధాని అని చెప్పి అధికారంలోకి వచ్చాక మూడు ముక్కలాట ఆడారని, ఇప్పుడు మళ్లీ తమ పార్టీ అధికారంలోకి వస్తే మంగళగిరి నుంచే పరిపాలన చేస్తామని మాట్లాడుతున్నారని కానీ రాష్ట్రంలో వైసీపీ ముగిసిన శకమని గుర్తించాలన్నారు.

వినుకొండకు ఒక్క రూపాయి ఇవ్వలేదు

ఐదేళ్ల పాలనలో జగన్‌రెడ్డి వినుకొండ నియోజకవర్గానికి ఒక్క రూపాయి ఇవ్వలేదని, ఒక్క పనిని కూడా ముందుకు తీసుకుని వెళ్లలేదని చీఫ్‌విప్ జీవీ మండిపడ్డారు. వరికపూడిశెల ప్రాజెక్టు పూర్తి చేస్తామని చేయలేకపోయారని, వినుకొండ వచ్చినప్పుడు బొల్లాపల్లి మండలానికి తాగునీటి సరఫరా కోసం రూ.10కోట్లు మంజూరు చేస్తామని చెప్పిన జగన్ 10 రూపాయలు కూడా ఇవ్వలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు పల్నాడు అభివృద్ధి చెందాలని వరికపూడిశెల ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు.

ఉధృతంగా వాగులు.. గ్రామాలకు నిలిచిన రాకపోకలు

నరసరావుపేట రూరల్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): గడచిన రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నరసరావుపేట మండలంలో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని ఎలమంద గ్రామం నుంచి గోనెపూడికి వెళ్లేదారిలోని వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆయా గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోతున్నాయి. నరసరావుపేట మండలంలోని మొలకలూరు నుంచి పెద్దరెడ్డిపాలెం మధ్య ఉన్న వంతెన, గోనెపూడి నుంచి చింతలపాలెం వెళ్లే దారిలో ఉన్న వంతెనపై వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో పలు గ్రామాలకు ఆదివారం రాకపోకలు నిలిచిపోయాయి.

● రొంపిచర్ల: మండలంలోని గ్రామాల్లో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అన్నవరం, మునమాక, విప్పర్లపల్లి, మర్రిచెట్టుపాలెం, నలగార్లపాడు, ముత్తనపల్లి గ్రామాల సమీపంలో వాగులు చప్టాలను తాకుతూ ప్రవహిస్తున్నాయి.

సంగం డెయిరీ ద్వారా వచ్చిన ప్రతి రూపాయి రైతుకే

● ధూళ్ళిపాళ్ళ నరేంద్ర కుమార్



అన్నవరప్పాడులో మాట్లాడుతున్న పొన్నూరు ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళ్ళిపాళ్ళ నరేంద్ర కుమార్

రొంపిచర్ల, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సంగం డెయిరీ ద్వారా వచ్చిన లాభాల్లో ప్రతి రూపాయి రైతులకేనని పొన్నూరు ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళ్ళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆదివారం తెలిపారు. మండలంలోని అన్నవరప్పాడులో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘ భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ సంగం డెయిరీ ద్వారా రైతులకు సేవలు అందిస్తున్నట్టు పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో డెయిరీని అనేక ఇబ్బందులకు గురి చేశారన్నారు. రొంపిచర్లలో త్వరలో చిల్లింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరస్వామి లడ్డూల తయారీకి సంగం డెయిరీ నెయ్యికి అనుమతి లభించిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, కె.బ్రహ్మయ్య, మండల పార్టీ అధ్యక్షుడు నాగిరెడ్డి, కార్యదర్శి సురేష్, వెంకట కిషోర్, డీసీ చైర్మన్ కోటిరెడ్డి, ప్రసాదు, పి.జగ్గయ్య, పి.వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు గోవిందరెడ్డి పాల్గొన్నారు.

● ఈపూరు: సంగం డెయిరీ దేశంలోనే ఒక ప్రత్యేకత చాటుకుంటుందని పాడి రైతుల అభివృద్ధి కోసం అనేక విధాలుగా పాటుపడుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని చిట్టాపురం లో ఆదివారం రాత్రి సంఘం డైరీ పాల కేంద్రం లోని పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు హాజరయ్యారు. ముందుగా 102 మంది పాల ఉత్పత్తిదారులకు రు 6.23 లక్షలు బోనస్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్.జగ్గారావు, జి.ఆంజనేయులు, జి.రామారావు, గోపువారిపాలెం సర్పంచ్ జి.శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, వీరాంజనేయులు పాల్గొన్నారు.

బ్రహ్మం చౌదరికి చీఫ్ విప్ జీవీ అభినందనలు

వినుకొండ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన నాదెండ్ల బ్రహ్మం చౌదరిని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. శనివారం రాత్రి ప్రభుత్వ చీఫ్‌విప్ కార్యాలయంలో జీవీని చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు.

పెమ్మసాని నాగేశ్వరరావుకు...

వినుకొండ టౌన్, బొల్లాపల్లి, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన పెమ్మసాని నాగేశ్వరరావుకు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అభినందనలు తెలిపారు. బొల్లాపల్లి మండలం వడ్డెంగుంటకు చెందిన పెమ్మసాని నాగేశ్వరరావు ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించడంపై సంతోషం వ్యక్తం చేశారు.

మాలల రణభేరి సభను విజయవంతం చేయండి

వినుకొండటౌన్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య ఆధ్వర్యంలోని నవంబర్ 2వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే మాలల రణభేరి సభను విజయవంతం చేయాలని మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మతోటి పౌలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య ఆదేశాల మేరకు తెలంగాణ అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో మాలల రణభేరి సభపై చర్చించడం జరిగిందని ఆయన వివరించారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, పక్కన మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ తదితరులు

నోబుల్ టీచర్స్ అసోసియేషన్‌ను బలోపేతం చేయాలి

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పల్నాడులో నోబుల్ టీచర్స్ అసోసియేషన్‌ను బలోపేతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ పల్నాడు జిల్లా కార్యవర్గ ఎన్నిక జరిగిందని రాష్ట్ర సీపీఎస్ కన్వీనర్ గద్దె రామకోటేశ్వరరావు ఆదివారం తెలిపారు. పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షుడిగా యాజలి కిరణ్‌దాస్, అధ్యక్షుడిగా పోలవరపు మరియరాజు, ప్రధాన కార్యదర్శిగా కూరపాటి వెంకటేశ్వరరాజు, ఆర్థిక కార్యదర్శిగా షేక్ దౌలా, జిల్లా మహిళా కన్వీనర్‌గా ముప్పాళ్ళ జ్ఞానేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షులను, జిల్లా అదనపు కార్యదర్శులను నియమించారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాసరాజు ఏకగ్రీవంగా ఎన్నికైన పల్నాడు జిల్లా నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. పల్నాడు జిల్లా 2025 ఉత్తమ ఉపాధ్యాయులను ఈ సందర్భంగ సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, కృష్ణ చైతన్య విద్యాసంస్థల అధినేత కొల్లి బ్రహ్మయ్య, ఎన్టీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.హైమారావు, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

వినుకొండ టౌన్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాతపెన్షన్ వర్తింపచేసేలా అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులును వినుకొండ ఏరియా ఉపాధ్యాయులు కోరారు. స్థానిక ప్రభుత్వ చీఫ్‌విప్ కార్యాలయంలో జీవీని ఆదివారం కలిసిన వారు తమ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.

● వినుకొండ టౌన్: విద్యార్థి దశ నుంచే చారిత్రక, భౌగోళిక, పరిపాలన అంశాలు శాస్త్రీయ, తార్కిక పద్ధతుల్లోనే బోధించాలని ఎయిమ్స్ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ కె. విజయ్ కుమార్ సూచించారు. వినుకొండ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో హోమ్‌లో ఆదివారం నిర్వహించిన సదస్సుకు డాక్టర్ విజయ్ కుమార్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది పీజే లూకా, సీనియర్ నాయవాది మూర్తి, మున్సిపల్ కౌన్సిలర్ షకీలా, విద్యావంతుల వేదిక సభ్యులు విజయ్ కుమార్, పిడుగు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

● వినుకొండ: 60మంది సభ్యులతో అనేక సేవా కార్యక్రమాలతో వినుకొండ ప్రాంతంలో ప్రజల మన్నన పొందిన రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ సేవలకు మరో గుర్తింపు లభించింది. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన రోటరీ జిల్లా 3150 మెంబర్ షిప్ కాంక్లేవ్- సుపథం సమావేశంలో అప్రిసియేషన్ అవార్డులలో ప్లాటినం హోదా సర్టిఫికెట్ సాధించింది. రోటరీ జిల్లా గవర్నర్ ద్వారా ఈ గౌరవాన్ని క్లబ్ అధ్యక్షుడు యేరువ వెంకట నారాయణ అందుకున్నారు.

● ఈపూరు: యూరియా కొరత లేదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి ఆర్ రామారావు అన్నారు. మండల కేంద్రమైన ఈపూర్ లోని మన గ్రోమోర్ సెంటర్లో ఆదివారం ఏరియా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన తహసీల్దార్ నళినితో కలిసి సందర్శించారు.

● బొల్లాపల్లి: మండలంలోని పేరూరుపాడు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఆదివారం వినుకొండ ఆర్టీసీ డిపో డిప్యూటీ మేనేజర్‌ను కలసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాట్రగడ్డ గోవిందరాజులు, బి.శ్రీను పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

● వినుకొండ: త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నరసరావుపేట కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మండలంలోని పెద్దకంచర్ల, గోనుగుంట్లవారి పాలెం, ఏనుగుపాలెం, పిట్టంబండ గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక- నరసరావుపేట కమిటీ అధ్యక్షుడు, సభ్యులు ఘడియం పెద్దిరెడ్డి, ఎలిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● నూజెండ్ల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్‌గా నూజెండ్ల మండలం తలార్లపల్లి గ్రామానికి చెందిన మోతడక వీరాచారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా వీరాచారి తన నియామకానికి సహకరించిన చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

● నూజెండ్ల : ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు సేవా పక్వాడా (సేవా కార్యక్రమాలు) నిర్వహిస్తున్నట్టు బీజేపీ నాయకుడు శివాది వెంకయ్య అన్నారు. ఐనవోలు, రవ్వారు గ్రామాల్లో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాల గురించి చర్చించారు.

● నరసరావుపేట రూరల్: శంకర భారతీపురం హైస్కూల్లో ఈ నెల 13, 14వ తేదీలలో 80 మంది స్కౌట్, గైడ్ విద్యార్థులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో భారత్ స్కౌట్, గైడ్, వైస్ ప్రెసిడెంట్ ఎం.కృష్ణయ్య, అసిస్టెంట్ లీడర్ ట్రైనర్ బి.శివనాగిరెడ్డి తదితరులు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.

వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం

● వైసీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



కేసానిపల్లి వద్ద ఉన్న టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట రూరల్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): జగనన్న కాలనీలలో, టిడ్కో గృహాలకు మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైసీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నరసరావుపేట పట్టణ శివారు ప్రాంతంలో నిర్మించిన టిట్కో కాలనీ, జగనన్న కాలనీలో ఆదివారం పర్యటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతున్నా కనీసం ఇక్కడ వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. అధికారులు ఈ కాలనీలను పరిశీలించి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

మహంకాళి దేవాలయ నిర్మాణానికి రూ.5 లక్షలు విరాళం



విరాళం అందజేస్తున్న దాతలు

నరసరావుపేట రూరల్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇస్సపాలెంలోని మహంకాళి అమ్మవారి దేవస్థానం పునర్నిర్మాణ పనుల కోసం నరసరావుపేటకు చెందిన వెంకట సాంబశివ జ్యూవెలర్స్ అండ్ డైమండ్స్ అధినేత సాతులూరి శివకుమార్, లక్ష్మి, సంతోష్, గాయత్రి, చైతన్య శంకర్ నారాయణ రూ.5,01,116 అందజేశారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి నలబోతు. మాధవిదేవికి ఈ మొత్తాన్ని ఆదివారం అందజేశారు.

పత్తికి కనీస మద్దతు ధర రూ.10,075 చెల్లించాలి

యడ్లపాడు, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పత్తికి సీ2 ప్లస్ 50 ఫార్ములా ప్రకారం రూ.10,075 ధరగా నిర్ణయించాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పీఆర్ విజ్ఞాన కేంద్రంలో పత్తి రైతుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి రైతుల సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు అక్టోబరు 9న పత్తి రైతుల జిల్లా సదస్సును నరసరావుపేటలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు రైతులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కె.రామారావు, రామస్వామి, జె.శంకరరావు, నూతలపాటి సుబ్బరామమూర్తి, గురుస్వామి, గోగడ హరిబాబు, రైతులు పాల్గొన్నారు.

'నోబెల్ టీచర్స్ భవనం నిర్మాణానికి సహకరించండి'

వినుకొండ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నోబెల్ టీచర్స్ అసోసియేషన్ సంఘ భవన నిర్మాణానికి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం సహకరించాలని రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు వినుకొండ శాసనసభ్యుడు, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులుకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం శ్రీనివాసరాజు పల్నాడు జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా జీవీని కలిసి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర బాధ్యుడు బీవీ నాగేశ్వరరావు, కులశేఖరరెడ్డి, బి.శ్రీనివాసులు, కె.మురళీమోహన్‌రాజు పాల్గొన్నారు

